

నేటిధాత్రి®
తెలుగు వార్తా పత్రిక
22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 08-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 40 రూ॥ 6.00






# క్లస్టర్ విద్యా విధానంలో సవాళ్లు!




## ఉద్దేశం మంచిదే అయినా క్షేత్రస్థాయి అమలు కీలకం






- డ్రాపౌట్లు పెరిగే ప్రమాదం
- ప్రభుత్వ రవాణా సౌకర్యంపై తల్లిదండ్రుల్లో అపనమ్మకం
- ప్రాథమిక స్థాయి విద్యార్థులపై పెరిగే ఒత్తిడి
- ప్రైవేటు విద్యకు లాకులెత్తేసినట్టే!
- 'బడిగంట' ప్రాథమిక హక్కును కోల్పోనున్న గ్రామాలు
- అటవీ గ్రామాలకు విద్య అందకుండా పోయే ప్రమాదం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- ప్రభుత్వ హామీ సక్రమంగా అమలయితే మంచిదే
- క్షేత్రస్థాయి అమలుపై కలగని నమ్మకం
- ఈనెల 10న వామపక్ష విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపు

హైదరాబాద్, నేటిధాత్రి: రాష్ట్రంలోని దాదాపు 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4,000 క్లస్టర్ పాఠశాలలుగా ఏకీకరించడం (విలీనం) చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి నిరసనగా వామపక్ష విద్యార్థి సంఘాలు (పీడీఎస్‌యూ, ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ ఐ) జూలై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపుని వ్వడం తాజా పరిణామం. ప్రభుత్వ పాఠశాలల విలీనం (క్లస్టర్ విధానం) అనేది గ్రామీణ, గిరిజన ప్రాంతాలపై తీవ్ర ప్రభావం చూపే సున్నితమైన అంశం. దీనికి సంబంధించి రెండు భిన్నమైనవాదనలు వినిపిస్తున్నాయి. మొదటి వాదన ప్రకారం గ్రామీణ, ఏజెన్సీ (గిరిజన) ప్రాంతాలలో ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉండటం వల్ల చిన్న పిల్లలు సులభంగా వెళ్తున్నారు. క్లస్టర్ వ్యవస్థ ద్వారా స్కూళ్లను విలీనం చేస్తే, విద్యార్థులు కొన్ని కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుంది. అడవి ప్రాంతాలు, మారుమూల గ్రామాలలో సరైన బస్సు లేదా రోడ్డు సౌకర్యాలు ఉండవు. దీనివల్ల ముఖ్యంగా బాలికలు చదువు మధ్యలోనే ఆపేసే (డ్రాపౌట్లు) వారి సంఖ్య పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని కోయ, గోండ్ వంటి గిరిజన భాషలు మాట్లాడే పిల్లలకు స్థానిక పాఠశాలలు అందుబాటులో లేకపోతే, వారు పెద్ద క్లస్టర్ స్కూళ్ల వాతావరణానికి అలవాటు పడటం కష్టమవుతుంది. మరో వాదన ప్రకారం ప్రతి చిన్న స్కూల్లో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులే ఉంటున్నారు. దీనివల్ల నాణ్యమైన విద్య అందడం లేదు. క్లస్టర్ స్కూళ్ల ద్వారా ఒకే చోట డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ల్యాబ్‌లు, లైబ్రరీ, మరియు ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపా ధ్యాయులను అందించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రవాణా కోసం ప్రత్యేక అలవెన్స్ లేదా బ స్సు సౌకర్యం కల్పిస్తామని చెబుతోంది.

### ప్రైవేట్ స్కూళ్ల ఆకర్షణ

స్థానిక ప్రభుత్వ బడి మూతపడితే, తల్లిదండ్రులు తమ పిల్లలను కిలోమీటర్ల దూరంలో ఉన్న క్లస్టర్ స్కూల్‌కు పంపడానికి భయపడవచ్చు. దీనిని ఆసరాగా చేసుకుని గ్రామాలకు దగ్గరగా ఉండే ప్రైవేట్ లేదా కార్పొరేట్ బడ్జెట్ స్కూళ్లు ఆటో సౌకర్యం చూపిస్తూ విద్యార్థులను ఆకర్షిస్తాయి. ఫలితంగా, ఉచితంగా చదువుకోవాల్సిన పేద కుటుంబాలు ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు, పుస్తకాలు, వ్యాన్ ఛార్జీల కోసం అప్పుల పాలయ్యే ప్రమాదం ఉంది. ఇదిలావుండగా రాష్ట్రంలో 27,000 పాఠశాలలను 4,000 క్లస్టర్లుగా విలీనం/రేషనలైజేషన్ చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వామపక్ష మరి యు ఇతర విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. "రేషనలైజేషన్" లేదా "ఇంటిగ్రేటెడ్ స్కూల్స్" పేరిట వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం (లేదా విలీనం చేయ డం) వల్ల విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) బలహీనపడుతుందని, ఇది పేద, గిరిజన విద్యార్థుల ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు అని సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏబీవీపీ మరియు ఇతర విద్యార్థి సంఘాలు హైదరాబాద్‌లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టా యి. పాఠశాలల మూసివేతను ఆపాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయ కుండా వదిలేసి, ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా పెరుగుతున్న ఫీజులను నియంత్రించడానికి ఫీజు నియంత్రణ చట్టం తేవడంలో ప్రభుత్వం విఫలమైందని మండిప డుతున్నారు. ఒకవైపు విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం విద్యా కమిషన్ నివేదికల ఆధారంగా సంస్కరణలు (క్లస్టర్ స్కూళ్లు, బోర్డుల విలీనం) తెస్తుంటే... మరోవైపు క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా తీసుకునే ఇటువంటి నిర్ణయాలు ప్రభుత్వ విద్యను సామాన్యుడికి దూరం చేస్తాయని విద్యార్థి సంఘాలు రోడ్డెక్కుతున్నాయి. "కార్పొరేట్ పాఠశాలలకు పోటీగా డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, రవాణా సౌకర్యాలతో కూడిన క్లస్టర్ స్కూళ్లు పెట్టాలన్నది ప్రభుత్వ నివేదికల సారాంశం. కానీ కనీస మౌలిక వసతులు (టాయిలెట్లు, తాగునీరు) లేని స్కూళ్లను బాగు చేయకుండా, ఉన్న స్కూళ్లను మూసివేయడం ప్రైవేట్ సంస్థల దోపిడీకి దారి తీస్తుందన్నది విద్యార్థి సంఘాల ఆందోళన.

### బాలికల చదువుపై ఆందోళన

గ్రామంలో బడి ఉంటే ఆడపిల్లలను ధైర్యంగా పంపుతారు. కానీ, పక్క ఊరిలో ఉన్న క్లస్టర్ స్కూల్‌కు పంపాలంటే మారుమూల రహదారులు, అడవి దారులు దాటాల్సి వస్తుంది. రవాణా సౌకర్యం సరిగ్గా లేకపోతే, భద్రతా కారణాల దృష్ట్యా ఎనిమిది లేదా తొమ్మిదో తరగతి రాగానే ఆడపిల్లల చదువును మధ్యలోనే ఆపేయడానికి గ్రామీణ తల్లిదండ్రులు మొగ్గు చూపే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఉచిత రవాణా లేదా అలవెన్స్ ఇస్తామని చెబుతున్నా, అది ఎంతవరకు క్రమబద్ధంగా అందుతుందనే నమ్మకం తల్లిదండ్రులకు లేదు. ఒకవేళ బస్సులు సమయానికి రాకపోతే, ప్రతిరోజూ ఆటోలకు లేదా ప్రైవేట్ వాహనాలకు డబ్బులు పెట్టడం కూలీ పనులు చేసుకునే పేదకుటుంబాలకు భారం అవుతుంది. "ఉచిత విద్య కోసం రోజూ ఛార్జీలు భరించాల్సి వస్తే బడికి ఎలా పంపాలి?" అనేది వారి ప్రశ్న. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే 6 నుండి 10ఏళ్ల చిన్న పిల్లలు ఉదయమే లేచి, బస్సుల కోసం ఎదురుచూసి, కిలోమీటర్ల దూరం ప్రయాణించడం వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని తల్లిదండ్రులు భావిస్తున్నా రు. చిన్న పిల్లలను ఒంటరిగా పంపలేక, రోజూ ఉదయం, సాయంత్రం ఎవరో ఒకరు తోడు వె ళ్లాల్సి వస్తుంది. దీనివల్ల వారి రోజువారీ వ్యవసాయ పనులు లేదా కూలీ పనులకు ఆటంకం కలుగుతుంది. ప్రతి గ్రామానికి బడి ఒక కేంద్ర బిందువు. పొద్దున్నే బడి గంట వినపడటం, పిల్లలసందడి ఊరికి ఒక జీవకళ. బడి విలీనమైపోతే గ్రామాలు తమ ప్రాథమిక హక్కును, గుర్తింపునుకోల్పోతాయని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలసీలు ల్యాప్‌టాప్‌ల ముందు తయారవు తాయి... కానీ వాటి ప్రభావం పల్లెటూరి మట్టి దారుల్లో కనిపిస్తుంది. ప్రభుత్వం విద్యా ప్రమాణాలు పెంచే 'క్లస్టర్' ప్లాన్ వేస్తుంటే, గ్రామీణ తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లల భద్రత, రవాణా ఖర్చుల గురించే ఎక్కువగా భయపడుతున్నారు. క్లస్టర్ స్కూళ్ల కంటే ముందే ప్రతి పల్లెకు సురక్షితమైన రవాణా వ్యవస్థను నిర్మించకపోతే, ఈ సంస్కరణలు పేద పిల్లలను చదువుకు దూరం చేసే ప్రమాదం ఉందనేదే క్షేత్రస్థాయి తల్లిదండ్రుల గొంతుక.

### నాణ్యమైన విద్యపై ఆశలు


ప్రస్తుత గ్రామాల్లోని స్కూళ్లలో ఒక్కరే మాస్టారు ఉండటం వల్ల సరిగ్గా చదువు చెప్పడం లేదని, కంప్యూటర్లు, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్‌లు లేవని కొందరు తల్లిదండ్రులు గుర్తిస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా స్కూల్ బస్సు పెట్టి, ప్రైవేట్ స్కూళ్ల కంటే గొప్పగా డిజిటల్ క్లాసులు, ప్రతి సబ్జెక్టుకు మంచి టీచర్లను క్లస్టర్ స్కూల్లో ఇస్తుందని గట్టి భరోసా ఇస్తే... పిల్లల భవిష్యత్తు కోసం పంపడానికి కొంతమంది తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు.

### తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక

ప్రస్తుత ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పుల కోసం తెలంగాణ విద్యా కమిషన్ (టీఈసీ)ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ పలు కీలక నివేదికలు, సిఫార్సులను సమర్పించింది. రాష్ట్రంలోని చాలా పాఠశాలల్లో ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉండటం, విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండటంతో నాణ్యమైన విద్య అందడం లేదని కమిషన్ గుర్తించింది. దీనికోసం మౌలిక వసతులు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఉచిత రవాణా మరియు ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయులతకూడిన "క్లస్టర్ లేదా మోడల్ పాఠశాలల" వ్యవస్థను నివేదిక ప్రతిపాదించింది. సెంట్రల్ బోర్డ్ (సీబీఎస్ ఈ) తరహాలోనే రాష్ట్రంలో కూడా ప్రత్యేక ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, 11 మయు 12వ తరగతులను జనరల్ స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకురావాలని విద్యా కమిషన్ ప్రతిపాదించింది. దీనివల్ల డ్రాపౌట్స్ తగ్గుతాయని కమిషన్ అభిప్రాయపడింది. కానీ, విద్యార్థులు, లెక్చరర్ల నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత మరియు సాంకేతిక ఇబ్బందుల వల్ల ప్రస్తుత విద్యాసంవత్సరానికి (2026-27) ఈ ఇంటర్మీడియట్ విలీన నిర్ణయాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసింది. వివిధ సామాజిక వర్గాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ) పేరిట వేర్వేరు సొసైటీలుగా నడుస్తున్న గురుకుల విద్యాసంస్థలను ఒకే అడ్మినిస్ట్రేటివ్ పరిధిలోకి (ఒకే చట్రం) తీసుకురావాలని కమిషన్ సిఫార్సు చేసింది. మొదటి దశలో దాదాపు 1,014 సంస్థలను విలీనం చేయాలని, యితే ప్రస్తుత రిజర్వేషన్ల విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని సూచించింది.

### ఉపాధ్యాయుల కొరత


తెలంగాణలో దాదాపు 27,000 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అయితే, ఇందులో దాదాపు 6,000 కంటే ఎక్కువ పాఠశాలలు ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో (ఏకోపాధ్యాయ పాఠశాలలు) నడుస్తున్నాయి. దాదాపు 4,500 కంటే ఎక్కువ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 20 కంటే తక్కువ గా ఉంది. కొన్ని పాఠశాలల్లో అయితే ఐదుగురు కంటే తక్కువ విద్యార్థులు ఉన్నారు. ప్రాథమిక విద్య నుండి హైస్కూల్ కి వచ్చేసరికి, ముఖ్యంగా గ్రామీణ మరియు ఏజెన్సీ ప్రాంతాల్లో బాలికల డ్రాపౌట్ రేటు దాదాపు 15% నుండి 18% వరకు నమోదవుతోంది. స్కూళ్లు దూరమైతే ఈ శాతం మరింత పెరిగే ప్రమాదం ఉంది. అయితే ఐదుగురు లేదా పదిమంది విద్యార్థులు ఉన్న స్కూళ్లకు వేరువేరుగా భవనాలు, మౌలిక వసతులు కల్పించడం కంటే, వారందరినీ ఒకే చోట చేర్చి అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించడం ఉత్తమమన్నది ప్రభుత్వ ఉద్దేశం. సింగిల్ టీచర్ స్కూళ్లలో ఒక్కరే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు (తెలుగు, మ్యాథ్స్, సైన్స్) చెప్పాల్సి వస్తోంది. దీనివల్ల విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. క్లస్టర్ స్కూల్స్ (ప్రతి 4-5 కిలోమీటర్లకు ఒకటి) ద్వారా ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక నిపుణులైన ఉపాధ్యాయులను అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. విలీనం వల్ల దూరం పెరిగే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం లేదా నెలకు నిర్ణీత ప్రయాణ అలవెన్స్ నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో వేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. రాష్ట్రంలో 6,000 కి పైగా బడులు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తుండటం, నాణ్యమైన విద్య అందడం లేదన్న ప్రభుత్వ వాదనలో నిజముంది. కేవలం 20 మంది కంటే తక్కువ ఉన్న 4,500 స్కూళ్లను క్లస్టర్లుగా మార్చడం ద్వారా వనరులను సద్వినియోగం చేసుకోవచ్చని పాలకులు భావిస్తున్నారు. కానీ, ఈ 20 మంది విద్యార్థులలో ఎక్కువ శాతం మారుమూల తండాలు, దళితవాడల కు చెందినవారే. ప్రభుత్వ లెక్కలు ఆర్థిక పొదుపును చూపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రవాణా భరోసా నెరవేరకపోతే, ఇప్పటికే ఉన్న 15% బాలికల డ్రాపౌట్ రేటు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఒకవైపు విద్యా ప్రమాణాలను పెంచే వ్యూహాత్మక సంస్కరణగా ప్రభుత్వం దీనిని అభివర్ణి స్తుంటే, మరోవైపు గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల పేద విద్యార్థులను అక్షరాస్యతకు దూరం చేసే చర్యగా విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి 4ు 5 కిలోమీటర్ల పరిధిలో ఒక కేంద్రీకరిత 'మోడల్ క్లస్టర్ స్కూల్' ఏర్పాటు చేయడం ద్వారా వనరులను సద్విని యోగం చేసుకోవచ్చని విద్యా కమిషన్ భావిస్తోంది. ఇక్కడ ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయు లు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ల్యాబ్‌లు అందుబాటులోకి వస్తాయనే ప్రభుత్వ వివరణ బాగున్నప్ప టికీ మారుమూల అడవి దారులు, సరైన బస్సు సౌకర్యం లేని తండాల నుండి చిన్న పిల్లలను పక్క ఊళ్లకు పంపడానికి తల్లిదండ్రులు భయపడుతున్నారు. ప్రభుత్వం ఉచిత రవాణా లేదా ప్రయాణ అలవెన్స్ ఇస్తామని చెబుతున్నా, ఆచరణలో అది ఎంతవరకు క్రమబద్ధంగా సాగుతుందనేనమ్మకం సామాన్యుడిలో కలగడం లేదు. ప్రభుత్వ నిర్ణయం వల్ల పరోక్షంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ పెరిగే అవకాశం ఉందనేది విద్యావేత్తల ప్రధాన ఆరోపణ. సొంత ఊరిలో ప్రభుత్వ బడి మూతపడితే, కిలోమీటర్ల దూరంలో ఉన్న క్లస్టర్ స్కూల్‌కు పంపలేక, తల్లిదండ్రు లు అప్పులు చేసైనా సరే గ్రామాలకు దగ్గరగా ఉండే ప్రైవేట్ బడ్జెట్ స్కూళ్ల వైపు మొగ్గు చూపే ప్రమాదం ఉంది. ఉచితంగా అందాల్సిన విద్య, రవాణా చార్జీలు మరియు ప్రైవేట్ ఫీజుల రూపంలో పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారంగా మారనుంది. అందువల్ల విద్యారంగంలో సంస్కరణలు ఆహ్వానించదగ్గవే. కానీ, అవి నిధుల పొదుపు కోసం లేదా పరిపాలనా సౌలభ్యం కో సం మాత్రమే కాకుండా, సమాజంలోని చివరి వర్గానికి కూడా విద్యను చేరవేసేలా ఉండాలి. ప్రభుత్వం క్లస్టర్ స్కూళ్లను ప్రారంభించడానికి ముందే ప్రతి గ్రామానికి నూటికి నూరు శాతం సురక్షితమైన ఉచిత రవాణా వ్యవస్థను, విద్యార్థుల భద్రతను రాతపూర్వకంగా హామీ ఇవ్వాలి. అప్పుడే పల్లె బడికి 'క్లస్టర్' తాళం పడకుండా, పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయి.





# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



బుధవారం 08-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 40 రూ॥ 6.00





# పర్రెలు ముయ్యరు.. నీళ్లియ్యరు!?

## కేసీఆర్ మీద కక్ష కాళేశ్వరానికి శిక్ష!?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- తెలంగాణ ఎందుకు ఎండబెతుంటుంద్రు?
- మూడేళ్లలో కాళేశ్వరం మొత్తం పూర్తయ్యింది?
- రెండు పర్రెలు మూయక మూడేళ్లయితంది!
- ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న?
- కేసీఆర్ మీద కోపం వుంటే రాజకీయంగా చూసుకోండి.
- కాళేశ్వరం పండ బెడితే ఏమొస్తుందో ఆలోచించుకోండి!
- కాంగ్రెస్ నాయకులే ఎదురు తిరిగే పరిస్థితి తెచ్చుకోకండి!
- ఉమ్మడి రాష్ట్రంలో నీళ్ళుంటే తెలంగాణ ఉద్యమమే జరిగేది కాదు!
- ఉమ్మడి రాష్ట్రం లో నీళ్ళుంటే పాలమూరు వలసలే ఉండేవి కాదు.
- ఎన్నికల ముందు చెప్పిన ముచ్చట్లు నిజం చేయలేరు!
- కాళేశ్వరం కూలిందని ఇంకా ప్రజలను నమ్మించలేరు.
- ప్రజలంత అమాయకులు కారు.
- ప్రజలను కాంగ్రెస్ కు దూరం చేసుకుంటే మళ్ళీ గెలవలేరు.
- పోలవరం కడితే భద్రాచలం మునిగిపోతుంది?
- పాపికొండలు మునిగిపోతాయి!
- మేడిగడ్డ కూలితే భద్రాచలం ఎలా మునుగుతుంది?
- పర్రెలు వాసిన రెండు పిల్లర్లే ఇంచు కూడా కదలలేదు?
- మేడిగడ్డ కొట్టుకుపోతుందని ఎవరు చెప్పారు?
- రోజుకు 25 లక్షల క్యూసెక్కులు వెళ్తేనే కూలలేదు?
- కాళేశ్వరం తెలంగాణకు వరం..ఎండబెడితే కాంగ్రెస్ కు శాపం!
- మళ్ళీ తెలంగాణ ఎడారి ఖాయం..
- ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులు రావడం తథ్యం.
- ఇప్పటికే అడగంటిన భూ గర్భ జలం.
- తెలంగాణ అంతటా కరువు ఛాయలు!
- ఇంకో నెల చినుకు పడకపోతే మంచి నీళ్లు కరువు.
- ఈ సారి పంటలు లేకపోతే తిండి కరువు!

**హైదరాబాద్, నేటిధాత్రి:** కాళేశ్వరం తెలంగాణ వర ప్రదాయిని. ఎవరు ఔనన్నా,ఎవరు కాదన్నా అదే నిజం. అదే నిత్యం. అదే సత్యం. ఈ సంగతి అందిరకీ తెలుసు. ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు తెలుసు. పాలిస్తున్న పాలకులకు తెలుసు. కాని రాజకీయం కోసం కాళేశ్వరం గత ఎన్నికల్లో వాడుకున్నారు. గెలిచారు. ఇంత వరకు బాగానే వుంది. సరిగ్గా ఎన్నికలు ముందు చేయాల్సినంత రాజకీయం చేశారు. ప్రజలను మెప్పించారు. సహజంగానే ప్రజల భావోద్వేగాలతో గద్దెనెక్కారు. ఆ సమయంలో ఏం జరిగిందో..ఎందుకు జరిగిందో తెలుసుకునేంత సమయం లేకపోవడంతో



బిఆర్ఎస్ కూడా మౌనం దాల్చింది. అంత మాత్రాన ముద్దాయి కాదు. కాళేశ్వరం ప్రాజెక్టు వృదా కాదు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న లెక్క ప్రకారమే లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్టు కూలిపోతుందంటే నమ్మకశ్యమైన మాట కాదు. అది ఎప్పటికీ నిజం కాదు. ఆ మాటను నిజం చేసేందుకు మూడు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం తపన పడుతోంది. కాని కుదడం లేదు. నిజానికి కాళేశ్వరం కూలిపోలేదు. అలాగని కుంగి కూడా పోలేదు. కేవలం వందల సంఖ్యలో వున్న పిల్లర్లలో రెండు పిర్లర్లు పర్రెలు వాసినవి. అంతే అవి కుంగిపోలేదు. ఒక వేళ నిజంగానే ఆ రెండు పిల్లర్లు కుంగిపోయినా, ఆనకట్ట అక్కడికి కూలిపోయేది. కాని కూలింది లేదు. మూడేళ్లుగా చెక్కు చెదిరించి లేదు. 2025లో రోజూ 25లక్షల క్యూసెక్కుల నీళు ఆ బ్యారేజ్ నుంచి వెళ్లినా చెక్కు చెదరలేదు. ఆ పర్రెలు ఇంచుకూడా జరగలేదు. సహజంగా ఏదైనా కట్టడంలో చిన్న గ్యాప్ వచ్చినా అది కొద్ది కాలానికే మరింత పెరిగాలి. లేకుంటే రెండుగా చీలిపోవాలి. కాని అక్కడ అలాంటి పరిస్దితి ఏమీ లేదు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇంకా దాన్ని రాజకీయం చేస్తుందన్నదానిపై ప్రజలు కూడా ఆలోచించుకుంటున్నారు. కేసిఆర్ మాటలు నమ్మకుండా, కాంగ్రెస్ నమ్మితే ఏం జరిగిందో కూడా అర్దం చేసుకుంటున్నారు. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కూలిపోయింది. అన్నారంలో బుంగలు పడ్డాయంటూ లెక్కలు చెప్పారు. కాని మేడిగడ్డకు మూడేళ్ల కాలంలో వచ్చిన ప్రమాదం లేదు. అన్నారంలో బుంగలుపడి కుంగింది లేదు. ఏ ప్రాజెక్టుకైనా నిర్మాణం జరిగిన కొంత కాలం వరకు నిర్వహణ భాధ్యత పూర్తిగా ఆ కంపనీకి వుంటుంది. మనం రియల్ వ్యాపారి వద్ద ఒక ఇల్లు కొనుగోలు చేస్తే చట్టం ప్రకారం ఐదేళ్ల వరకు ఏ రిపేర్ వచ్చినా బాధ్యత రియల్ వ్యాపారిదే వుంటుంది. అలాంటిది 80వేల కోట్ల ప్రాజెక్టు నిర్మాణం చేసిన ఎల్అండ్‌టీ సంస్థకు ఆ బాధ్యత వుండదా? అందుకే రెండు పిల్లర్లు కుంగిన వెంటనే తాము రిపేర్ చేస్తామని, 400 కోట్లు ఖర్చువుతుందని కూడా చెప్పింది. ఆ మరమ్మత్తు ఖర్చులు తామే చూసుకుంటామని కూడా ప్రభుత్వానికి తెలియజేసింది. ఆ సంస్థ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. మేడిగడ్డ పునరుద్దరణ పనులు సాగనివ్వలేదు. దాంతో ఎల్ఎన్‌టి ఇచ్చిన గడువు దాటిపోయింది. ఇప్పటికి మూడేళు దాటిపోయింది. ఇప్పుడు కాళేశ్వరం విలువ ప్రజలకు తెలిసి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా తెలిసి వచ్చింది. అయినా మేడిగడ్డ రిపేర్ చేస్తే కేసిఆర్‌కు పేరు వస్తుంది. కాంగ్రెస్ చెప్పిన మాటలు అబద్దమని తేలుతుంది. అందుకని కాళేశ్వరం పునరుద్దరణ పనులు చేయకుండా కాలయాపన చేస్తే నిజంగానే మేడిగడ్డ కూలిపోతుందని కాంగ్రెస్ అంచనా వేసింది. ఆ అంచాన ఇప్పుడు తప్పని తేలింది. మూడేళ్లుగా కుంగిన పిల్లర్లు కూడా ఒక్క ఇంచు కూడా పక్కకు జరిగింది లేదు. పైగా తెలంగాణ ఎడారిగా మారే పరిస్ధితులు కనిపిస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా కరువు చాయలు కనిపిస్తున్నాయి. మళ్లీ పూర్వపు రోజులు చూడాల్సి వస్తుందన్న భయం ప్రజల్లో నెలకొన్నది. ఉమ్మడి రాష్ట్రంలో పడిన గోసలు మళ్లీ పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. అయినా ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు తీసుకోవడానికి సిద్దంగా లేదు. పైగా మేడిగడ్డ వద్ద నీళ్లు ఆపితే కూలిపోతుందని, ఆ వదర భద్రాచలం మునిగిపోతుందని కాంగ్రెస్ సర్కారు కొత్త వాదన తీసుకొస్తోంది.



అసలు భద్రాచలం ఎక్కడ వుంది. మేడిగడ్డ ఎక్కడ వుంది. మధ్యలో రెండు బ్యారేజ్‌లున్నాయి. వాటి దిగువన మరో రెండు బ్యారేజ్‌లున్నాయి. సమ్మక్క సారక్క బ్యారేజ్ దాటుకొని వెళ్లాలి. అంత దూరం నీళ్ల ప్రయాణం సాగి భద్రాచలం మునుగుతుందని కాంగ్రెస్ చెబుతున్న మాటలు నమ్మశక్యంగా వున్నాయా? అయినా భద్రాచలం మునక అనక అనేది పోలవరం ప్రాజెక్టు పూర్తయితే జరుగుతుంది. ఈసంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు. పోలవం నిర్మాణం చేస్తే రాములవారి గుడి కూడా మునిగిపోతుందని తెలంగాణ ప్రజలు అభ్యంతరం తెలిపారు. తెలంగాణలో వున్న పాపికొండలు మునిగిపోతాయి. పోలవరం నిర్మాణం అడ్డుకోవాల్సిన కాంగ్రెస్ పాలకులు, మేడిగడ్డ కూలితే భద్రాచలం మునిగిపోతుందని చెప్పడం విచిత్రంగా వుంది. ఒక వేళ మునిగినా ఒక్క రోజో, రెండు రోజులో భద్రాచలం పట్టణానికి వస్తాయి. తర్వాత తగ్గిపోతాయి. కాని పోలవరం నిర్మాణం చేస్తే శాశ్వతంగా భద్రాచల రామయ్య నీళ్లలోనే వుంటాడన్న ఆలోచన కాంగ్రెస్ పాలకులు ఆలోచించడం లేదు. పోలవరం ప్రాజెక్టు ఇప్పటి వరకు రెండు సార్లు కాపర్ డ్యాంకొట్టుకుపోయింది. ఎన్‌డిఎస్‌ఏ ఏం చేస్తోంది? పోలవరం డిజైన్ మార్చడం వల్లనే నష్టం జరిగిందని అంటున్నారు. కాని అక్కడ దృష్టిపెట్టని ఎన్‌డిఎస్‌ఎస్‌ఏ మేడిగడ్డ డిజైన్‌లోపం అంటూ రిపోర్టు ఇచ్చి చేతులు దులుపుకున్నది. ఆ సాకుతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఇది కేవలం కేసిఆర్ మీద రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ సర్కారు తెలంగాణ ప్రజలకు శిక్ష వేస్తున్నారని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. అసలు కాలేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు. ఈ సంగతి ప్రజలకు తెలిసినా, కాంగ్రెస్ పార్టీ మసిబూసి మారేడు కాయ చేస్తోంది. ప్రస్తుతం ప్రాణహిత నుంచి నిత్యం లక్ష క్యూసెక్కుల నీళ్లు పోలవరానికి చేరుకుంటున్నాయి. పోలవరం కుడి వైపున వున్న స్పిల్ వే ద్వారా నీళ్లు ఆంధ్రాకు ఉపయోగపడున్నాయి. ఎండుతున్న తెలంగాణకోసం మాత్రం పాలకులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ వైపు ఎల్‌నినో వల్ల వర్షాలు కురిసే పరిస్తితులు కనిపించడంలేదు. కరువు చాయలు కనిపిస్తున్నాయి. ఈ సమయంలోనైనా సరే కన్నె పల్లి పంపు హౌజ్‌లు ప్రారంభిస్తే, తెలంగాణకు ఎంతో మేలు జరుగుతుందని బిఆర్ఎస్ చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. కాళేశ్వరం అవసరం లేకుండానే రెండు సంవత్సరాలు రికార్డు స్థాయిలో పంట దిగుబడులు వచ్చాయని ప్రభుత్వం చెబుతోంది. కాళేశ్వరం వల్ల లక్ష కోట్ల నష్టమే తప్ప, రూపాయి లాభం లేదని అంటోంది. మరి ఉమ్మడి రాష్ట్రంలో కరువు ఎవరి పుణ్యమో? కూడ చెప్పాలి. తెలంగాణ ఉద్యమం ఎందుకు సాగిందో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలి. తెలంగాణ ప్రజలు పనిలేక కేసిఆర్ నేతృత్వంలో ఉద్యమం చేశారా? అనేది కూడా చెప్పాలి. నిండు అసెంబ్లీలో ఉమ్మడి రాష్ట్ర పరిస్దితులను గురించి గతంలో మాట్లాడుతూ సిఎం. రేవంత్‌రెడ్డి తన తండ్రి చనిపోయినప్పుడు స్నానాలకు కూడా నీళ్లు లేవని, ఆ సమయంలో కరంటు కూడా లేక ఇబ్బంది పడ్డామని చెప్పారు. అంటే తెలంగాణ ఎంత దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్నదో సాక్ష్యాత్తు సిఎం. రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు చెప్పారు. తెలంగాణ రావడం వల్ల కరంటు వచ్చింది. నీళ్లొచ్చాయని చెప్పారు. ఇప్పుడు మాట మార్చుతున్నారు. కాళేశ్వరం వల్ల ఒరిగిందేమీ లేదంటున్నారు. ఒక పక్కకు ఒరిగిపోయింటున్నారు. గోదావరి నీళ్లను ఆపితే మేడిగడ్డ కొట్టుకుపోతుందని అంటున్నారు. ఇవన్నీ నిజం కాదని కాంగ్రెస్ నాయకులకు తెలుసు. అయినా మేడిగడ్డ బాగు చేయకుండా రాజకీయం చేశారు. ఇప్పుడు ప్రకృతే కాంగ్రెస్ చెప్పిన మాటలు నిజం కాదని నిరూపించేందుకు సిద్దమైంది. ఇది వచ్చిన కరువు కాదు. పాలకులు తెచ్చిన కరువు అని రుజువు చేయడానికి కాలమే సిద్దమైంది. ఎల్‌నినో కలిసి, తెలంగాణకు కాళేశ్వరం విలువ ఏమిటో తెలియజెప్పాలనుకుంటోంది. కాంగ్రెస్ నాయకులు చెబుతున్నవి అబద్దాలని ప్రజలకు తెలిసేందుకు కాలమే సిద్దమైంది. ఇప్పటికైనా నష్టం లేదు. కాకతీయ కాలువలో చుక్క నీరు లేదు. రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటిపోతున్నాయి. కేవలం రాజకీయం కోసం ఆలోచించొద్దు. కన్నెపల్లి పంపులు ఆన్ చేస్తే రిజర్వాయర్లు నిండుతాయి. చెరువులు నిండుతాయి. ఎల్‌నినో వచ్చినా తెలంగాణలో పంటలు పండుతాయి. ఒక్కసారి ఆలోచించండి!!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి








22nd ANNIVERSARY

# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

బుధవారం 08-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 40 రూ॥ 6.00





# జీతాల ఆలస్యానికి చెక్!


## 100 రోజుల్లో డిజిటల్ గవర్నెన్స్

- డిజిటల్ గవర్నెన్స్‌తో పారదర్శక పాలన
- 100 రోజుల్లో కాంట్రాక్టు ఉద్యోగుల డేటా పూర్తి డిజిటలైజేషన్
- జీతాల ఆలస్యానికి చెక్..నిబంధనలు ఉల్లంఘించే ఏజెన్సీలపై కఠిన చర్యలు: సీఎం రేవంత్ రెడ్డి

నేటిధాత్రి, హైదరాబాద్:
రాష్ట్ర పరిపాలనను పూర్తిస్థాయిలో డిజిటల్ గవర్నెన్స్ వైపు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను 100 రోజుల్లో పూర్తిగా డిజిటలైజ్ చేయాలని, ఇందుకోసం ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. మంగళవారం ఎంసీఆర్ హెచ్‌ఆర్డీలో నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడుతూ, ప్రతి నెల 1 నుంచి 5వ తేదీలోపు ఉద్యోగుల జీతాలు నేరుగా, పారదర్శకంగా చెల్లించే వ్యవస్థను అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏజెన్సీలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వివరాలతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సేవా వివరాలు, జీతాలు, బ్యాంకు ఖాతాలు, సంక్షేమ ప్రయోజనాల సమాచారాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా పారదర్శక పాలన, మెరుగైన సేవలు, సంక్షేమ పథకాల సమర్థ అమలు సాధ్యమవుతుందని సీఎం పేర్కొన్నారు.

# హస్తకళల వారసత్వానికి ఏపీ పుట్టినిల్లు

కళాకారులే జాతి గొప్పతనానికి ప్రతీక
: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



విజయవాడ, నేటిధాత్రి
సంప్రదాయ హస్తకళల వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఒక జాతి గొప్పతనం నిర్మించిన భవనాల్లో కాదని, ఆ జాతి కళాకారుల సృజనాత్మకతలో కనిపిస్తుందని అన్నారు. మంగళవారం

12 లో

# హిమాన్షుకు గాయం

ఏఐజీ ఆస్పత్రికి వచ్చిన కేటీఆర్, కేసీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు, కేటీఆర్ తనయుడు హిమాన్షుకు స్వల్ప గాయమైంది. సోమవారం ఆటలాడుతుండగా అతడి ముక్కుకు గాయమైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్‌రావు వెంటనే ఆస్పత్రికి చేరుకోగా, సిద్ధిపేటలోని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి బయల్దేరిన కేసీఆర్ కూడా ఆస్పత్రికి వెళ్లి మనవడిని పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.
మరోవైపు తాను కోలుకుంటున్నట్లు హిమాన్షు ఎక్స్ వేదికగా వెల్లడించారు. చిన్నపాటి గాయంతో గత రాత్రి ఆస్పత్రిలో చేరానని, పూర్తిగా కోలుకునేందుకు కొంత విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై కేటీఆర్ కూడా ఎక్స్ వేదికగా స్పందిస్తూ, హిమాన్షుకు చిన్నపాటి గాయమే అయిందని, ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని, కొన్ని రోజుల్లో పూర్తిగా కోలుకుంటాడని తెలిపారు. హిమాన్షు ఆరోగ్యంపై ఆరా తీసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణికి కేంద్రం పూర్తి సహకారం

తాడిచర్ల-2 గని కేటాయింపు.. రూ.1.39 లక్షల కోట్ల ఆదాయానికి అవకాశం: కిషన్‌రెడ్డి



- 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు
- సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయానికి అవకాశం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
తాడిచర్ల-2 బొగ్గు గనులను సింగరేణికి కేటాయించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ గనులకు సంబంధించి ఈరోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు.
తాడిచర్ల-2లో 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, 40 నుంచి 50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో కూడా సింగరేణి పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఇవి 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోతాయని చెప్పారు. అక్కడ ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి కల్పించామని, దీని ద్వారా సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశముందని తెలిపారు.
తాడిచర్ల-2 గని ద్వారా ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధ్యమవుతుందని, మొత్తం రూ.64 వేల కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశముందని పేర్కొన్నారు. వేలం ప్రీమియం లేకుండా గని కేటాయించడం వల్ల సింగరేణికి రూ.2,550 కోట్లు ఆదా అవుతాయని, తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ రూపాల్లో రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని వివరించారు.

# దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

- వివిధ కంపెనీలతో పెట్టుబడులపై విస్తృతంగా చర్చలు
- హ్యుందాయ్, మోబిస్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో లోకేశ్ భేటీ



అమరావతి, నేటిధాత్రి:
ఏపీకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దక్షిణ కొరియాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది.

12 లో

# వేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

- నిర్ణీత సమయానికి జీఎంఆర్ సంస్థ నిర్మాణాలు
- ప్రధాని చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ ప్రారంభం
- పనులపై సమీక్షించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



విజయనగరం, నేటిధాత్రి:
భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను వేగంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం

12 లో

## మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహా రెడ్డి మృతి

-సంతాపం తెలిపిన కేసీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి:
తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహా రెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. రాజకీయాల్లో నిరాడంబరత, నీతి, నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన ప్రజానాయకుడు నర్సింహా రెడ్డి అని కొనియాడారు. భూదానోద్యమంలో వందలాది ఎకరాలను పేదలకు పంచిపెట్టడంతో పాటు, 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, మూసీ పరిరక్షణ, తెలంగాణకు గోదావరి జలాల కోసం విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. కొమ్మిడి నర్సింహా రెడ్డి కుటుంబ సభ్యులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బీఎల్‌వోలను బెదిరిస్తున్న ఎంఐఎం

సీఈవోకు ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు



హైదరాబాద్, నేటిధాత్రి:
ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు కోరారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ బృందం సీఈవోను కలిసి, ఎంఐఎం వ్యవహార శైలిపై ఫిర్యాదు చేసింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పలు ప్రాంతాల్లో బీఎల్‌వోలను ఎంఐఎం, కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని, ఇంటింటికీ వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.
పలువురు ఓటర్లకు ఫారాలు అందడం లేదని, ఇతర రాష్ట్రాల ఓటర్ల కోసం ఇంగ్లీష్ ఫారాలు కూడా అందుబాటులో ఉంచాలని కోరినట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలోని లోపాలను సరిదిద్దాలని సీఈవోను కోరినట్లు చెప్పారు.

## భూభారతి స్కాం విచారణ ఎక్కడ?

-కోట్ల ఆదాయం డైవర్షన్‌పై ప్రభుత్వాన్ని నిలదీసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నేటిధాత్రి, హైదరాబాద్:
జనగామ జిల్లాలో వెలుగుచూసిన భూభారతి కుంభకోణంపై ఏడు నెలలు గడిచినా విచారణ పూర్తికాకపోవడంపై బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయం అక్రమంగా మళ్లించబడిందని ఆరోపిస్తూ, బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శివనగర్ ప్రాంతాన్ని కాపాడుతాం





మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు.



వరంగల్, నేటిధాత్రి:
శివనగర్ ప్రాంతాన్ని ముంపు సమస్య నుంచి శాశ్వతంగా రక్షించేందుకు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపడతామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

12 లో

## టీఆర్ఎస్ పేరు వివాదంలో కవితకు ఢిల్లీ హైకోర్టు ఊరట

- వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశాలు
- వ్యక్తిగత వాదనలు విన్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి సూచన





నేటిధాత్రి, న్యూఢిల్లీ:
టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసులపై

12 లో

# ప్రాణనష్టమే కాకూడదు

విపత్తులపై ముందస్తు చర్యలు వేగవంతం చేయాలి: మంత్రి అనిత



నేటిధాత్రి, అమరావతి:
విపత్తుల కారణంగా రాష్ట్రంలో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత స్పష్టం చేశారు. నైరుతి రుతుపవనాలు, ఎల్‌నినో ప్రభావంపై మంగళవారం ఏపీఎస్‌డీఎంఏలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె కీలక ఆదేశాలు జారీ చేశారు.
రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో నిరంతరం పనిచేసే ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, విపత్తుల ప్రభావాన్ని తగ్గించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
రాయలసీమ జిల్లాలపై ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉందని పేర్కొన్న మంత్రి, శ్రీసత్యసాయి, అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. కర్నూలు, నంద్యాల, కడప, చిత్తూరు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా వర్షాభావ ప్రభావం కనిపిస్తోందన్నారు. కరవు ముప్పు ఉన్న మండలాల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని, వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో ప్రజల తరలింపునకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.
తాగునీరు, విద్యుత్ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, పోలీసు, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ బృందాలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు.

# సర్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఝరాసంగం మండల కొల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డప్పుర్ సంగమేశ్వర్....**



**జహీరాబాద్, నేటిదాత్రి:** కేంద్ర ఎన్నికల కమిషనర్ ప్రతిష్టాత్మకంగా గత నెల 25వ తేదీ నుండి ఈ నెల 24వ తేదీ వరకు దేశంలోని నకిలీ, బోగస్, డబుల్, డెత్, పర్మినెంట్ షిఫ్ట్, లాంటి ఓటర్లను గుర్తించి తొలగించే విధంగా ఓటు హక్కుతో భారత దేశ రాజ్యాంగ వ్యవస్థను పటిష్టం చేసే విధంగా ఎస్ ఐ ఆర్ ను (స్పెషల్ ఇంటెన్స్ రివిజన్,,) ను ఇతర రాష్ట్రాలలో పూర్తి చేసుకుని మన తెలంగాణ రాష్ట్రమంతా బూత్ లెవెల్ ఆఫీసర్లను బీఎల్ ఓ గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల బీఎల్ ఏ లను నియమించి వారి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు దక్కే విధంగా బీఎల్ ఓ లను డోర్ టు డోర్ పంపించడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కు దక్కే విధంగా ఓటర్ సర్వే కు విచ్చేసిన అధికారులకు ప్రజల సహకరించగలరని ఝరాసంగం మండల కొల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డప్పుర్ సంగమేశ్వర్ కోరారు సర్వేలో ప్రజలందరూ బాధ్యత యుతంగా తమ వంతు బాధ్యతగా భాగ్యసాములు కావాలని సకాలంలో తమరు ఓటర్ నమోదు చేసుకొని బిఎల్ఓ లకు సహకరించాలని కోరడం జరిగింది,

# చల్లూరులో మహిళపై దాడి చేసి బంగారు గొలుసు చోరీకి యత్నం


**వీణవంక, నేటిధాత్రి:**



ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ మహిళపై గుర్తుతెలియని వ్యక్తి దాడి చేసి, ఆమె మెడలోని బంగారు పుస్తెల తాడును బలవంతంగా లాక్కెళ్లేందుకు ప్రయత్నించిన ఘోర సంఘటన చల్లూరుగ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం చెల్లూరు గ్రామానికి చెందిన వేముల పద్మ (45), భర్త వైకుంఠం, బుధవారం రోజున సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో వర్షం పడుతున్న వేళ ఇంట్లో ఒంటరిగా ఉన్నా ఆ సమయంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి ఇంటి ముందున్న చెట్టు కిందకు వచ్చి ఆగాడు ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించిన సదరు వ్యక్తి లోపలి వచ్చేందుకు ప్రయత్నం చేయగా ఆమె ఎందుకు వచ్చావని ప్రశ్నిస్తున్నా వినకుండా ఇంట్లోకి చొరబడ్డాడు. వెంటనే మెడలోని బంగారు పుస్తెల తాడును లాగేందుకు ప్రయత్నించగా, బాధితురాలు పద్మజ ప్రతిఘటించి అతని చేతులను పట్టుకుని ఆపింది. దీంతో నిందితుడు ఆమెపై బలవంతంగా దాడి చేసి, అరవకుండా ఉండటానికి ముఖంపై మరియు కడుపుపై బలంగా గుద్దాడు. అయినప్పటికీ ఆమె ధైర్యంగా గట్టిగా కేకలు వేయడంతో, సమీపంలోనే ఆమె కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చేసరికి పరారైన నిందితుడు, తను తెచ్చుకున్న సెల్‌ఫోన్ మరియు సైకిల్‌ను సంఘటన స్థలంలోనే వదిలేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడిలో బాధితురాలికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై రాత్రి ఎస్సై బాధితురాలు ఇంటికి వెళ్లి సంఘటన స్థలంలో ఆన్ సైట్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# నేడురాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీవేంకటేశ్వర దేవాలయం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి**



**వనపర్తి, నేటిధాత్రి:** నేడు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తికి వస్తు న్నారని ఎమ్మెల్యే తూ డి మేఘారెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు ఉదయం వనపర్తి 33 వ వార్డు లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో 2 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తార ని అదేవిధంగాచరామేశ్వర్ రావ్ బంగ్లాలో పాలిటెక్నిక్ కళాశాల పురాతన శిథిలావస్థ లో ఉన్న పనుల కు నిర్మాణం చప్రతి శంకుస్థాపనలో మంత్రి పాల్గొ శీటారని అనంతరం రేవల్లి మండల కాంప్లెక్స్ సముదాయ నిర్మాణాలకు శంకుస్థాపనలు అంతరం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుడిసెలు ఉన్న పేదలకు 2 వ విడత ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందజేస్తార ని ఎమ్మెల్యే తెలిపారు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడెంట్ కాపీలను ఇస్తారని తెలిపారు ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్లా నింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులు ప్రజ ప్రతి నిదులు మున్సిపల్ చైర్మన్ మాఘవి వైస్ చైర్మన్, మధుసూదన్ గౌడ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ , పట్టణాధ్యక్షులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, , సింగిల్ విండో అధ్యక్షులు ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అనుబంధ సంఘాల నాయకులు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సమైక్య సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి పర్యటన జయప్రదం చేయాలని ఎమ్మెల్యే మేగారెడ్డి పిలుపునిచ్చారు

# వర్షాల కోసం సీడ్ బాల్స్ చల్లిన మొగుళ్లపల్లి చీజజ విద్యార్థులు



**పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం...**

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్లపల్లి పాఠశాలలో శనివారం NCC కార్యక్రమాల్లో భాగంగా సీడ్ బాల్స్ చల్లే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాగ్యశ్రీ గారి ఆధ్వర్యంలో NCC విద్యార్థులు పాఠశాల ఆవరణంతో పాటు పాఠశాలకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో సీడ్ బాల్స్ చల్లారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మొక్కలు వేగంగా పెరుగుతాయని, దానివల్ల పర్యావరణ సమతుల్యత ఏర్పడి సకాలంలో వర్షాలు కురుస్తాయని విద్యార్థులకు వివరించారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణ పరిరక్షణకు దోహత పడతాయని ఎలాంటి మంచి కార్యక్రమాలను ఎన్సీసీ భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ తెలిపారు కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, రాజు, కుమారస్వామి, ప్రవీణ్,



పద్మలలిత, విజయభాస్కర్, రాజయ్య, మజహార్, CRP లు పాల్గొని విద్యార్థులకు సహకరించారు. NCC కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని, ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని HM భాగ్యశ్రీ గారు తెలిపారు.

# కన్నెపల్లి పంప్ హౌస్‌ను వెంటనే ప్రారంభించి సాగునీరు అందించాలి.

**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్...**



**మోతే, నేటిధాత్రి:** నియోజకవర్గ పరిధిలోని మోతే మండలం రాఘవాపురం గ్రామంలో పంట కాలువలను సందర్శించి రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన కన్నెపల్లి పంప్ హౌస్‌ను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేసన్తూ మాట్లాడుతూ. ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన ధర్నాలో రాష్ట్రంలోని ఎత్తిపోతల పథకాల ప్రాధాన్యాన్ని, ముఖ్యంగా కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతులకు కలిగిన ప్రయోజనాలను ప్రజలకు వివరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఎత్తిపోతల పథకాలు తెలంగాణ వ్యవసాయ రంగానికి జీవనాడిగా నిలిచాయని వాటిని సక్రమంగా నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అవగాహన అనుభవము లేని నేటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి రిపేర్లు ప్రమాదం అనే కారణం చూపిస్తూ కాలయాపన చేస్తున్నారు. 1983 ఎస్ఆర్ఎస్పి ఫేస్ టు ను నాటి ముఖ్యమంత్రి తారకరామారావు శంకుస్థాపన చేస్తే తర్వాత ప్రభుత్వాలు కాలువలు తవ్వి గాలికి వదిలేశారు. కానీ నీళ్లు మాత్రం వదలలేదు. 2018 తర్వాతనే బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ హయాంలో ఈ ఎస్ ఆర్ ఎస్ పి కాలువలో సాగునీరు పారించడం సాధ్యమైనదని, వేసవికాలంలో చెరువులను అలుగు పోపించిన ఘనత కెసిఆర్ కు మాత్రమే దక్కుతుందని కొనియాడారు. మా త్యాగం వల్లనే దిగుబడి పెరిగిందని జబ్బలు జరుగుకునే నాయకులు చరిత్రలు తెలుసుకొని మాట్లాడాలి కాలేశ్వరం ద్వారా ఎస్ ఆర్ ఎస్ పి నుంచి కోదాడ వరకు సాగునీరు తెచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం చెరువులు పునరుద్ధరణ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం. ఈరోజు వృధాగా నీళ్లు పోతుంటే రైతులకి సాగునీరు అందించే అవగాహన లేని నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. పంట పొలాలను బీడు భూములుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు. మందికి పుట్టిన బిడ్డలు మా బిడ్డలు అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ నాయకులు రైతులకు ఇబ్బంది కలగకుండా కార్యచరణ చేపట్టాలని, రాజకీయ కక్షసాధింపులతో ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని, రైతుల కష్టాలను అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్‌ను ప్రారంభించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# మునగాల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ ..జిల్లా ఎస్పీ





**మునగాల, నేటిధాత్రి:** మునగాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పి. ఈ సందర్భంగా మంగళవారం తనిఖీ లో భాగంగా పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న రిసెప్షన్ సెంటర్ ను తనిఖీ చేసి ఫిర్యాదుల నిర్వహణ, ఫిర్యాదులపై పోలీసు సేవలు బాధితులతో పోలీసు వ్యవహరించి తీరు రికార్డ్ నమోదు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి బాధితునికి భరోసా కల్పించే విధంగా రిసెప్షన్ సెంటర్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్, కేసుల స్థితిగతులు, సాంకేతికత సద్వినియోగం, సీసీ కెమెరాలు నిర్వహణ, సమస్యాత్మక వ్యక్తుల రికార్డుల నిర్వహణ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. సిబ్బంది పనితీరు, సేవల్లో సామర్థ్యం అంశాలను తనిఖీ చేశారు. జాతీయ రహదారి వెంట నిరంతరం గస్తీ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు పోలీసు సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. పోలీసు సేవలో పనితీరును ప్రతి సిబ్బంది మెరుగుపరుచుకుని ఆధునిక పోలీస్ అనుసరిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారిపై రాత్రింబవళ్లు పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహిస్తుందని రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయి నిగా వచ్చిందని వీటికి పాల్పడే వారిని ఉపేక్షించమని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్పీ వెంట మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, ఏఎస్సై రత్నం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

**ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాష్ట్రవ్యాప్తంగా జూలై 10న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఆ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్లలోని నేతాజీ డిగ్రీ కళాశాలలో బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడం, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడం, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టడం, విద్యాశాఖ మంత్రిని నియమించడం వంటి డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. సంక్షేమ హాస్టళ్లలో వసతులు మెరుగుపరచడం, గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించడం, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం, కళాశాలల్లో ర్యాగింగ్, విద్యార్థినులపై వేధింపులను అరికట్టాలని కోరారు. నాణ్యమైన ఉచిత విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెంకల శ్రీహరిక, బోదాస్ ప్రవళికతో పాటు ప్రవర్ష, సంధ్య, అనిల్, భాను, వంశీ, లిఖిత, వైభవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉపసర్పంచ్ ల ఫోరమ్ ఎన్నిక



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల ఉప స ర్పంచ్ ల మండల ఫోరమ్ ను ఎన్నుకున్నారు. జిల్లా అధ్య క్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నూతనఅధ్య క్షులుగా రావుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా,ముస్కురాజేందర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్గా తుడుంరాజు,గౌరవ అధ్యక్షు లుగా దాసరి లక్ష్మారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కౌటశీచరణ్ , జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం రాజు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్య క్షుడు బొట్లకార్తీ క్ ,మండల అన్ని గ్రామాల ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు

# ప్రజల గుండె చప్పుడు మందకృష్ణ...






**మొగుళ్ళపల్లిలో MRPS 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** MRPS వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినోత్సవం మరియు MRPS స్థాపించి 32 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా శనివారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. MRPS సీనియర్ నాయకులు అంతడుపుల సారంగపాణి మాదిగ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులు అర్పించారు. 32 ఏళ్ల చారిత్రాత్మక పోరాటం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1994లో ప్రారంభమైన MRPS ఉద్యమం నేడు కోట్లాది బడుగు బలహీన వర్గాలకు ఆయువుపట్టుగా మారిందని అన్నారు. దళితుల్లోని అసమానతలను సరిదిద్దేందుకు మందకృష్ణ మాదిగ చేపట్టిన ఎస్సీ వర్గీకరణ ాదీజణ ఉద్యమం చరిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. గుండె జబ్బులతో బాధపడే చిన్న పిల్లల ఆపరేషన్ల కోసం, వృద్ధులకు ఆసరా పెన్షన్ కోసం, పేదలకు ఆరోగ్యశ్రీ అమలు కోసం ఆయన చేసిన పోరాటాలు లక్షల కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వెనుకబడిన, ఓసీ కులాల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా 108 కంటే ముందు స్పందించే నాయకుడిగా మందకృష్ణ మాదిగ నిలిచారని కొనియాడారు. ఆయన ప్రజాసేవను గుర్తించే కేంద్ర ప్రభుత్వం 2016లో పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందని తెలిపారు. నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్ష పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి, ఇంకా ఎంతో మందికి సేవ చేసే భాగ్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. MRPS ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరం ఐక్యంగా పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో MRPS సీనియర్ నాయకులు మంద సాంబయ్య మాదిగ, జిల్లా నాయకులు నిమ్మల భద్రయ్య మాదిగ, మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ, జీడి సంపత్ మాదిగ, మండల నాయకులు రొంటాల రాజ్ కుమార్ మాదిగ, బొచ్చు నరసయ్య మాదిగ, ఎల్లారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు కల్లేపల్లి సుధాకర్ మాదిగతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని “జై భీమ్, జై మందకృష్ణ” నినాదాలతో హోరెత్తించారు.

# వనపర్తి లోసర్ ఓటర్ ఫారాలు పంపిణీ చేశారు





**వనపర్తి, నేటిధాత్రి:** ఫారాలు నింపడానికి కొందరికి అర్థం కాక ఇబ్బందుల్లో ప్రజలు " మనదేశమ్ ప్రతినిదివనపర్తి జిల్లా కేంద్రం 33 వ వార్డులో సర్ ఓటర్ ఫారాలు ప్రభుత్వ బిఎల్వోలు పంపిణీ చేశారు . ప్రజలకు సర్ ఓటర్ ఫారాలు రాయడానికి అర్థం కాక ఇబ్బందులకు గురవుతున్నామని 33 వ వార్డు బచ్చు రామ్మోహన్ ఒక ప్రకటనల ఆవేదన వ్యక్తం చేశారు . ఫారం నింపడంలో ఒక అక్షరం తప్పు పోయినా ఓటు గల్లంతయ్యి అవకాశం ఉన్నదని ఆయన పేర్కొన్నారు .33 వ వార్డులో ఒక సెంటర్ ఏర్పాటు చేసి ఓటర్ సర్ ఫారాలు రాశి ఫిలప్ చేసి ఫోన్ నెంబర్ ఆధార్ లింక్ చేసి అధికారులు ఇవ్వాలని ఆయన కోరారు వార్డులో కొందరు చదువురాని వృద్ధులు ప్రజలు ఉ న్నారని వారు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ స్పందించి వనపర్తి పట్టణంలో అన్ని వార్డులలో ఒక సెంటర్ ఏర్పాటు చేయించి సర్ ఓటర్ ఫారాలు ఫిలప్ చేయించి ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు

# ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ అందరూ జర్నలిస్టులదే



**అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన అవకాశాలు కల్పించాలి. కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (హెచ్-143) వినతి...**

**వేములవాడ, నేటిధాత్రి:** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమానంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలోజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన జర్నలిస్టుల అందరి ఆస్తి అని పేర్కొన్నారు. ఈ భవనం ఏ ఒక్క జర్నలిస్టు సంఘానికి మాత్రమే పరిమితం కాకుండా,వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలు, సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏ ఒక్క సంఘానికే పరిమితం చేయకుండా, గుర్తింపు పొందిన వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు ఎలాంటి వివక్ష లేకుండా వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్టుల ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సమానత్వం, వివక్ష రహిత విధానం అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు జితేందర్, ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు, విష్ణు, జబ్బార్, పంపరి నాగరాజు,ఫాహద్, జిల్లా రమేష్, కముటాల విజయ్, చౌటుపల్లి వెంకటేష్, షబ్బీర్, ఇమ్రాన్, అజర్ లు పాల్గొన్నారు.

# పుష్కరాలలో పంచాల్సిన చీరలు స్వంత గ్రామంలో పంచిన మంత్రి

**బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు....**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కాశీగా ప్రసిద్ధి చెందిన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని అవినీతి, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్, కుటుంబ సభ్యులు ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ధన్వాడలో జరిగిన ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో పంపిణీ చేసిన చీరలు కాళేశ్వరం పుష్కరాల కోసం ఆలయ నిధులతో కొనుగోలు చేసినవేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశ నిర్వహించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన్వాడ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాళేశ్వరం పుష్కరాల సందర్భంగా పంచల్సిన ఒక లక్ష చీరలను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి సంత గ్రామమైన ధన్వాడలో పంచడం జరిగింది కావున దీనికి శైలజ రామయ్య క్షమాపణ చెప్పాలి ఎల్లమ్మ గుడి వద్ద చీరలు పంచి అపవిత్రం చేసిన మంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలికాళేశ్వరం దేవాలయం నుండి చీరలను బయటికి ఎలా ఇచ్చారు అని ఇన్ఫర్మేషన్ చట్టం ప్రకారం దరఖాస్తు పెట్టడం జరిగింది దీనికి దేవస్థానం వారు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఉంది దేవస్థాన ఆస్తులను బయటికి ఇవ్వరాదని వారు చెప్తున్నారు. ఆస్తుల వివరాలను మేము అడగడం లేదు దేవాలయం నుండి చీరలను ఎలా బయటకు ఇచ్చారు అనే వివరాలు ఇవ్వాలని అడిగాను కానీ మంత్రి అండదండలతో వారు ఇన్ఫర్మేషన్ ఇవ్వడం లేదు పేదరికం నుండే వచ్చిన బిడ్డను నేను ఆకలి గురించి పేద ప్రజల విలువ నాకు తెలుసు కావున అలాంటి వ్యక్తిగా నేను అన్యాయం జరిగింది కాబట్టి ఈరోజు ప్రశ్నించడం జరుగుతుంది శైలజ రామయ్య ప్రజలకు క్షమాపణ చెప్పాలని మేము డిమాండ్ చేస్తున్నాం దేవుళ్లకు పూజలు చేసే సామాజిక వర్గంలో పుట్టిన శైలజ రామయ్య దేవుళ్ళ అపవిత్ర పాలు చేస్తున్నారు దీనిని బ్రాహ్మణులు అందరూ కచ్చితంగా మంత్రి శ్రీధర్ బాబును ప్రశ్నించాలి అని వారు అన్నారు కాళేశ్వరం పుష్కరాల సందర్భంగా గోదావరి గంగా హారతి ఇవ్వడానికి బ్రాహ్మణస్ను ఉత్తరప్రదేశ్ నుండి తీసుకురావడం జరుగుతుంది ఒక్కరికి 10 లక్షల రూపాయలు ఇచ్చి గంగారతి ఇప్పిస్తున్నారు మన తెలంగాణలో గంగ హారతి ఇవ్వడానికి పూజారులు లేరా ఉన్నారు కానీ వీరికి అవకాశం ఇవ్వకుండా అవినీతికి పాల్పడుతున్న మంత్రి శ్రీధర్ బాబు ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న బ్రాహ్మణస్కు గంగా హారతి ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలి దుద్దిల్ల కుటుంబం మంతిని నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారు మట్టి మాఫియా ఇసుక మాఫియా అక్రమంగా చేస్తూ అనేక రూపాయలను సంపాదిస్తున్నారు ఈ రూపాలను వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో ఓటుకు 5000 రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు కావున మంథని నియోజకవర్గ ప్రజలు రూపాయలకు మధ్యనికి లొంగకుండా ఆలోచించి మంచి చేసే నాలాంటి నాయకుడికి అవకాశం ఓటు వేసి గెలిపించాలి కాళేశ్వరం లో 2026 లో గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుంది. దేవాలయం బాగానే ఉంది అభివృద్ధి పేరుట కాళేశ్వరం దేవాలయాన్ని కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారు ఆలయాన్ని కూలగొడితే ఊరుకునే ప్రసక్తి లేదు ఇప్పటికి ఆలయం బాగానే ఉంది అక్రమంగా డబ్బు సంపాదించడానికి ఆలయాల పేరు చెప్పి కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి వేచిస్తున్నారు ఆలయం జోలికి వస్తే ఊరుకునే ప్రశక్తి లేదని మేము మంత్రి శ్రీధర్ బాబును డిమాండ్ చేస్తున్నాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఝరాసంగం లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ..**



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఝరాసంగం మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ జెండాను మండల అధ్యక్షులు మైకిల్ మాదిగ అధ్యక్షతన ఎగురవేసి , మాదిగ అమరవీరులకు నివాళులర్పించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడు కలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయికోటి నర్సిములు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నాగేష్ మాదిగ,రవికుమార్,మాదిగ,నర్సింలు,,సంగమేశ్ జీవన్,సుధీర్,రాజు,ప్రసన్న, అభిషేక్,ప్రవీణ్,రాజు,శ్రీను,తరుణ్ మాణిక్యం ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో హరిహర క్షేత్రంగా రూపుదిద్దుకున్న అయ్యప్ప ఆలయం

**12న శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం...భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు...**




**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ నెల 12న శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ ధర్మకర్త ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంతో పాటు శివాలయం, మహాగణపతి, అభి ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 12న నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పరకాల పట్టణంతో పాటు పరిసర మండలాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శివాలయం,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఏర్పాటుతో ఈ క్షేత్రం ఇకపై హరిహర క్షేత్రంగా భక్తులకు దర్శనమివ్వనుందని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆలయంలో నిత్యపూజలతో పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తూ భక్తులకు సేవలందిస్తున్నట్లు ఆలయ కమిటీ వివరించింది.


# ఓటర్ల జాబితా సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి

**9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి...**



**పరకాల, నేటిధాత్రి:** భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్)కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను తప్పులులేని విధంగా రూపొందించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా,అలాగే నకిలీ,డూప్లికేట్,మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిన వారి పేర్లను తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇంటింటికీ వస్తున్న బూత్ లెవల్ అధికారులకు ప్రజలు అవసరమైన వివరాలు,పత్రాలు అందించి సహకరించాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న బెజ్జంకి పూర్ణచారి,ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని,ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# 2వ వార్డులో నూతన సీసీరోడ్ల నిర్మాణం



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని రెండో వార్డులో దాదాపు 30 ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పూర్తికావడం ఆనందంగా ఉందని రెండో వార్డు కౌన్సిలర్ బొచ్చు శ్యామల బాబూరావు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు రహదారి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాకాలంలో బురద,గుంతల కారణంగా నడవడానికే కష్టంగా ఉండేది. ప్రజల సమస్యను గుర్తించి అధికారుల సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయగలిగామని ఈ పనితో స్థానికులకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. రెండో వార్డు అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారంతో వార్డును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ బొచ్చు శ్యామల బాబూరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్కేపి సిహెచ్పి లో ఏఐటియుసి నిరసన...




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సిహెచ్పీ లో ఏఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ ఫిట్ కార్యదర్శి హరి రామకృష్ణ నేతృత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ సెంట్రల్ సెక్రటరీ అక్బర్ అలీ ,వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో సిహెచ్ పిలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీస పనిముట్లు కూడా అందజేయకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. పాత యంత్రాల స్థానంలో కొత్త యంత్రాలు ,విడిభాగాలు అందుబాటులో ఉంచాలని, ఐరన్ స్ట్రక్చర్ పూర్తిగా రస్ట్ పెయింట్ వేయించాలని, బంకర్ దగ్గర ఫౌండరీ స్టాపర్ చేయాలని, ఐఆర్ బంకర్ రెగ్యులర్గా నడపాలని మొదలగు వాటిపై సిహెచ్పి ఈ అండ్ ఎం చంద్రమౌళికి మెమోరండం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరాజుద్దీన్, కృష్ణ స్వామి, సీతారామరావు, వేణుగోపాల్, కుమార్, శ్రీనివాస్, బొంద్యాలు, కోటి, మల్లమ్మ ,రజిత తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం




**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా రేణుకుంట్ల మహేష్ మాదిగ మాట్లాడుతూ...ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో విజయాలను సాధించి ఎంతోమందికి ఎన్నో కుల సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఏబిసిడి వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ సాధన జరిగింది అంటే మాదిగ అమరవీరుల త్యాగం వెలకట్ట లేనిదీ అని అన్నారు వారి త్యాగాలను ప్రతీ ఒక్క మాదిగ వర్గీకరణ ఫలితాలను అందుకోవాలని రేణుకుంట్ల మహేష్ మాదిగ కోరారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి మాదిగ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి శీలపాక హరీష్ మాదిగ మండల నాయకులు పసుల కుమార్ శీలపాక నరేష్ మంత్రి రాజు కన్నూరి నరేష్,రేణుకుంట్ల శ్రవణ్ కుమార్,ఒంటెరు ప్రేమ్ కుమార్,ఇస్సాక్ రత్నం కాంతయ్య,, అంతడుపుల రమేష్ బచ్చల శ్రీనివాస్ మాదిగ బండారి మధు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా గెలిపించండి

**చైర్మన్ అభ్యర్థి సామల రవీందర్....**





**శాయంపేట, నేటిధాత్రి:** తమను ఆదరించి గెలిపిస్తే చేనేత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని చైర్మన్ అభ్యర్థి సామల రవీం దర్ అన్నారు. శాయంపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో సామల రవీందర్ చైర్మన్ అభ్యర్థిగా తన ప్యానల్ డైరెక్టర్ అభ్యర్థులతో మంగళవారం ఓటర్లను కలిసి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. చేనేత కార్మికుల సమస్యలు తమకు తెలుసని, వారి కష్టాలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంఘ అభివృద్ధికి నిరంతరం చెమ టోడ్చి పనిచేస్తానని పేర్కొ న్నారు. తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. తనతోపాటు తన ప్యానల్ లోని డైరెక్టర్ అభ్య ర్థులు దాసరి సమ్మయ్య కొబ్బరికాయ గుర్తు, పసు నూటి రమణయ్య కప్పు సాసర్ గుర్తు, పూల ఐలు మల్లు డీజిల్ పంపు, బాసాని బాలకృష్ణ గ్యాస్ సిలిండర్, భాసని విద్యాసాగర్ గ్యాస్ పొయ్యి, మామిడి భరత్ కుమార్ కుండ గుర్తు, గోరంట్ల కమల బీరువా, భాసని ఉమా బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరా రు. ఓటర్ల నుంచి సానుకూల స్పందన రావడంతో తమ ప్యానెల్ గెలుపు ఖాయం అయిందని ఈ సందర్భంగా సామల రవీందర్ అన్నారు. నిరంతరం కష్టపడి పని చేసే వారిని గుర్తించి గెలిపిస్తే అభి వృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ప్రచారంలో డైరెక్టర్ అభ్యర్థు లు సమ్మయ్య, ఐలుమల్లు, భరత్ కుమార్, విద్యాసాగర్, రమణయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికులకు ఉచిత వైద్య శిబిరం



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ రామడుగులో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈశిబిరంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి సుమారు అరవై మంది మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో ప్రతి కార్మికునికి రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, హీమోగ్లోబిన్, పరీక్షలతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన వైద్య సూచనలు, ఆరోగ్య సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాజియా ఫాతిమా పాల్గొని కార్మికులకు ఆరోగ్యవంతమైన జీవనశైలి, సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, రక్తపోటు మరియు మధుమేహం వంటి వ్యాధులను నిరంతరం పర్యవేక్షించుకోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మండల విద్యాధికారి జి. పి. వి. రంగనాథ శర్మ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించడంలో మధ్యాహ్న భోజన కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. వారి ఆరోగ్యం బాగుంటేనే విద్యార్థులకు మెరుగైన సేవలు అందించగలరని పేర్కొన్నారు. అందువల్ల ఇటువంటి ఆరోగ్య పరీక్షా శిబిరాలు కార్మికుల సంక్షేమానికి ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది చురుకుగా పాల్గొని వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు ఈకార్యక్రమాన్ని నిర్వహించిన విద్యాశాఖ, వైద్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి ఆరోగ్య శిబిరాలను తరచూ నిర్వహించాలని కోరారు.

# రూ. 10.90 కోట్లతో దూలపల్లి జీడిమెట్ల పారిశ్రామిక రహదారి పనులకు శంకుస్థాపన

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నిరంతర కృషికి దక్కిన ఫలితం....స్పందించి నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు ధన్యవాదాలు...**





**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** దురవస్థకు గురైన దూలపల్లి గ్రామం నుండి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే సుమారు రెండు కిలోమీటర్ల ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ మంగళవారం స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రహదారి నిర్మాణానికి రూ. 10 కోట్ల 90 లక్షల నిధులను మంజూరు చేయడంతో, టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఈరోజు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వల్లే ఈ పారిశ్రామిక రహదారి పూర్తిగా ధ్వంసమైందని, దీనివల్ల నిత్యం వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు ప్రమాదాల బారిన పడ్డారని విమర్శించారు. నాలుగు నెలల క్రితం స్థానికుల విజ్ఞప్తిపై తాను స్వయంగా రోడ్డును పరిశీలించి, నిధుల సాధనకై సీఎంసీ కమిషనర్, సంబంధిత మంత్రులకు లేఖలు రాసి నిరంతర ఒత్తిడి తెచ్చినట్లు గుర్తుచేశారు. ఆ కృషి ఫలితంగానే నేడు నిధులు విడుదలై పనులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రహదారి నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ రోడ్డు పూర్తయితే దూలపల్లి గ్రామ ప్రజలతో పాటు జీడిమెట్ల పరిశ్రమలకు వెళ్లే వేలాది మంది కార్మికులకు పెద్ద ఉపశమనం లభిస్తుందన్నారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, ఐఏఎస్ అధికారులు సందీప్ కుమార్ ఝా, ప్రస్తుత కమిషనర్ సృజనలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక కంపెనీల ప్రతినిధులు శ్రీశైలం గౌడ్ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, భాస్కర్ గౌడ్, మోహన్ రావు, కావలి గోపాల్, నాగేశ్వరరావు, రంగారావు, చాంద్ పాషా, మల్లేష్, వెంకటేశ్, అశోక్, సుదర్శన్ రెడ్డి, నవీన్, ఉపేందర్ రెడ్డి, ఖదీర్ మరియు అయ్యప్ప కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఆర్కేపీలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంఘం పట్టణ అధ్యక్షులు రాచర్ల సరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ



మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు పరీక్షా ప్యాడులు, పండ్ల పంపిణీ కార్యక్రమం సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎన్నో ఉద్యమాలు చేపట్టి మాదిగల సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేశారని, ఆయన జన్మదిన వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి కళ్యాణ్, ఆర్మూల్ల పోశం, కలువల శ్రీనివాస్, సంపత్, కన్నూరి రాజేందర్, మారపల్లి రాజయ్య, సాయి, రమేష్, ఆగయ్య, ఈశ్వర్, రాజు, వెంకటి, తుంగ వెంకటేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఓటర్ రీవిజన్ కార్యక్రమంలో యువత భాగస్వామ్యం కావాలి- తహశీల్దార్ రాజమల్లు



**కరీంనగర్, నేటిధాత్రి:** సర్ ఓటర్ రీవిజన్ కార్యక్రమంలో యువత భాగస్వామ్యం కావాలని కరీంనగర్ జిల్లా రామడుగు తహసీల్దార్ దాసరి రాజమల్లు యువజన సంఘాల ప్రతినిధులను కోరారు. రామడుగు మండల తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాల యువజన సంఘాల ప్రతినిధులతో సర్ ఓటర్ రివిజన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి బిఎల్ఓలకు మరియు అధికారులకు గ్రామంలోని యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు అందరు కూడా కలిసికట్టుగా సర్ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగస్వామ్యం అవ్వాలి, కొత్తగా వచ్చిన సర్ కు సంబంధించినటువంటి పత్రాలను నింపాల్సిందిగా యువతకు పిలుపునిచ్చారు. సర్ ఓటు నమోదుకు సంబంధించినటువంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ మీ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు సర్ ఓటర్ రీవిజన్ పత్రాలను నింపుతూ అధికారులకు సహకరించాలని, ప్రతి ఒక్క యువకులు దీనిని బాధ్యతగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువ సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. అనంతరం యువకులకు నమూనా పత్రాలను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అరుణ్ కుమార్ ఆర్.ఐ రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు, యువజన సంఘాల ప్రతినిధులు అంబటి వినోద్ కుమార్, శనిగరపు అర్జున్ కొలిపాక కమలాకర్, ముదిగంటి ఆనంద్ రెడ్డి, అక్షయ్, కోస్నా వెంకటరమణ రెడ్డి, జవ్వాజి అజయ్, అనుపురం పరుశురాం , ఆరే వినోద్, పూసల వేణు, పోచంపల్లి నరేష్, కొల్లూరి అనిల్, కొత్తూరు చంద్రశేఖర్, మాదం శివ, కే.రమేష్, పున్న కనకయ్య, కొత్త అనిల్, ఎం.తిరుపతి, మద్ది మనోజ్, పి.అజయ్, సిహెచ్ మధు, కే.శ్రీనివాస్ లతో పాటు వివిధ గ్రామాల యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వార్డ్ మెంబర్స్ ఫోరమ్ ఇంచార్జ్‌గా శ్రీజ రజినికుమార్ నియామకం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వార్డ్ మెంబర్స్ ఫోరమ్ జిల్లా ఇన్చార్జిగా వెలిశాల గ్రామపంచాయతి 5వ వార్డ్ సభ్యులు బోయిని శ్రీజ రజనికుమార్ నియమిస్తూ వార్డ్ మెంబర్స్ ఫోరమ్ రాష్ట వ్యవస్థాపక సభ్యులు నాగబెల్లి జ్యోతి నియామక పత్రాన్ని అందించారుఈ సందర్భంగా బోయిని శ్రీజ రజినికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి కీలకమైన బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరమ్ వ్యవస్థాపక సభ్యులు నాగబెల్లి జ్యోతి కి, ఫోరమ్ పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని వార్డ్ సభ్యులందరినీ ఏకతాటిపైకి తెస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను. ప్రజాస్వామ్యంలో కీలకమైన వార్డ్ మెంబర్ల హక్కుల సాధన కోసం, వార్డుల అభివృద్ధి కోసం నా వంతు బాధ్యతగా ముందుంటాను. పదవులు ముఖ్యం కాదు... నమ్మి బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికీ, జిల్లాలోని వార్డ్ సభ్యులందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా శ్రమిస్తాను" అని బోయిని శ్రీజ రజినికుమార్ ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ నియామకం పట్ల వెలిశాల గ్రామ పంచాయతీ 5వ వార్డు ప్రజలు, జిల్లాలోని పలువురు వార్డ్ సభ్యులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ బోయిని శ్రీజరజనికుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

**ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




**జగిత్యాల, నేటిధాత్రి:** జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం బీర్పూర్ మండలంలోని చిన్న కొల్వాయి, తాళ్ల ధర్మారం, తుంగూరు గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల్లోని వంట గదులు, ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని, పాఠశాలల్లో నిర్మిస్తున్న వంట గదులు అన్ని సౌకర్యాలతో పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం సారంగాపూర్ మండలంలోని నాగపుగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు నమోదు అయ్యేలా విస్తృత అవగాహన కల్పించాలని, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఈఈ (పీఆర్) లక్ష్మణరావు, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బి.ఎల్.వో లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

**భూపాలపల్లి, నేటిధాత్రి:** విద్యా రంగ సమస్యలపై ఏఐఎస్ఎ నిరంతర పోరాటాలు చేసే సంఘానికి సహకరించండిఏఐసీసిటియు రాష్ట్ర కమిటీ సభ్యులు బంధు క్రాంతి పిలుపునిచ్చారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఐసా రాజకీయ శిక్షణ తరగతుల కరపత్ర ఆవిష్కరణ కి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసీసీటీయూ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బంధు క్రాంతి హాజరై మాట్లాడుతూ ఈనెల 26 27 తేదీలలో ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఈ జిల్లాలో ఐసా ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటాల నిర్వహిస్తుందని ఈ మధ్యకాలంలో జరిగిన నీటి పేపర్ లీకేజీలో దేశవ్యాప్త నిరసనలు కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్రంలో తమిళనాడు తరహా విద్యా విధానాన్ని అవలంబించాలని పోరాటాలు నిర్వహించిందని సంక్షేమ రంగంలో వచ్చే సమస్యల పైన ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి సమస్యలను దూసుకెళ్తూ విద్యార్థుల కోసం పనిచేస్తుందని పోరాటాలే కాకుండా విద్యార్థుల్లో అంబేద్కర్ భగత్ సింగ్ సావిత్రిబాయి పూలే జ్యోతిబాపూలే లాంటి మహనీయుల స్ఫూర్తిని కొనసాగించేందుకు మహనీయులను స్మరించుకునేలా వారి వర్ధంతులను జయంతులను ఘనంగా నిర్వహిస్తుందని వాటి సందర్భంగా నే విద్యార్థులు గొప్ప లక్షణాలు ఎంచుకొని ముందుకు పోతూ నైతికంగా దేశం అభివృద్ధి చెందే విధంగా విద్యార్థులు చదువులు నేర్చుకోవాలని తెలియజేస్తూ విద్యార్థిలో నైతికతను పెంచేందుకు సైదాంతికంగా శాస్త్రీయ అవగాహన పెంచేందుకు కృషి చేస్తుందని భవిష్యత్తులో విద్యార్థి విద్య రంగంలో వచ్చే మార్పులపై విద్యా రంగంలో వచ్చే సమస్యలపై పోరాడేందుకు రాజకీయ శిక్షణ తరగతులలో ప్రణాళికలను రూపొందించబోతుందని అంతేకాకుండా విద్యార్థి సంఘం నాయకులను రాజకీయ సామాజిక ఆర్థిక అంశాల పైన అవగాహన పెంచుకొని ముందుకు సాగేలా ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా దేశంలో కులమత ప్రాంతంలో తొలగించే విధంగా దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వము అని చెప్పిన భగత్ సింగ్ స్ఫూర్తిని కొనసాగించేందుకు క్రియాశీల పాత్రను పోషించబోతుందని సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తూనే అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్మాణ పోరాటాలను రూపొందించేందుకే ఈ




శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని విద్యార్థులతో మమేకమవుతూ విద్యా విలువలను తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఎంచుకుంటున్న పైసా విద్యార్థి సంఘం రాజకీయ శిక్షణ తరగతులకు పెద్దలు మేధావులు, విద్యార్థి మిత్రులు విద్యాసంస్థలు ప్రతి ఒక్కరు ఆర్థిక హార్థిక సహాయ సహకారాలను అందించి ఐసా విద్యార్థి సంఘం బలోపేతానికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి సుజాత జిల్లా అధ్యక్షులు బుర్ర స్వాతి జిల్లా కమిటీ నాయకులు అశ్విత నాగమణి లక్ష్మణ్ అభిరాములతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**బీ.ఎల్.వో.ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలించిన....గ్రామ సభల ద్వారా రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి...జాతీయ రహదారి భూసేకరణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత...**



**మేడిపెల్లి, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే, సర్ ప్రక్రియతో పాటు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలోని జాతీయ రహదారి ( ఎన్ హెచ్ ) భూసేకరణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే-రీ సర్వే సందర్భంగా మేడి పెల్లి మండలంలోని దమ్మన్న పేట గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు ( గ్రామ సభ) నిర్వహించారు. భూమి రీ- సర్వే చేయుటలో చట్టం పరిదిలో వున్నా సర్వే కార్యాక్రమాల గురించి, సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. అనంతరం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ, అర్హులైన భూ యజమానులకు ఎలాంటి జాప్యం లేకుండా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, భూమి కొలతల ఏ. డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం తాహశీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజమల్లుని యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా అనుపురం పరుశురాం గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన మరియు సమర్థవంతమైన సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి తాహశీల్దార్ రాజమల్లు కృషి చేయాలని ఆకాంక్షించారు. మండల ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. దీనికి స్పందించిన తాహశీల్దార్ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల యువ నాయకులు మదం శివ, పోచంపల్లి నరేష్, జవాజీ అజయ్, పూసల వేణు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగామాదిగదండోరా 32వ ఆవిర్భావ దినోత్సవశీ.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా భూపాలపల్లి చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో మంగళవారం రోజున నవాబుపేట ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పర్లపల్లి దిలీప్ మాదిగ జెండాను ఆవిష్కరించారు ఈ జెండా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదముడి గ్రామంలో 20 మందితో ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ నేడు 16 రాష్ట్రాలలో విస్తరించి ఎస్సీలలో ఉండబడే 59 కులాలకే కాక ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాల నిత్యం ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలు చేసి విజయాలు సాధించి పెట్టిన ఘనత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ అని కొనియాడారు ఆరోగ్యశ్రీ నుండి మొదలుకొని వృద్ధులు వితంతువులు వికలాంగులు పోరాటాల వరకు అనేక విజయాలు సాధించిన ఘనత చరిత్ర మంద కృష్ణ మాదిగకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పర్లపెల్లి రవి, పంచాయతీ కార్యదర్శి చిలుముల ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లెల్ల పోచయ్య. మాజీ ఎం పి టి సి పర్లపల్లి ఓదెలు. చిలుముల రవి. నేరెళ్ల రవి. రాజ పోశయ్య. పోశయ్య. అశోక్. రాములు. చిలుముల ప్రమీల. చిలుముల అమృతమ్మ. చిలుముల అంకుష్. శ్రీను. ముదిరాజ్ సంఘ నాయకులుమోత్కూర్ నర్సయ్య. మోత్కు రవి. తదితరులు పాల్గొన్నారు

# ఏఐటియుసి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.



**9వ తేదీన ప్రైవేట్ సంఘాలు చేసే పనులబంద్ కు ఏఐటీయూసీకి ఎలాంటి సంబంధం లేదు- టేకుమల సమ్మయ్య....**

**కరీంనగర్, నేటిధాత్రి:** ఏఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఈయొక్క మహాసభకు వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని భవన నిర్మాణ కార్మికులకు టేకుమల సమ్మయ్య పిలుపునిచ్చారు. తెలంగాణరాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు గండె కొమురయ్య అధ్యక్షతన బద్దం ఎల్లారెడ్డి భవన్లో జరిగింది. ఈసందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 6, 7,8 తేదీల్లో జరిగే రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని రంగాల కార్మికులకు ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రధానంగా సంక్షేమ బోర్డులో అవినీతి అక్రమాలను అరికట్టి బోర్డులో సభ్యులుగా కార్మిక నాయకులను చేర్చుకోవాలని, ల్యాబ్స్ అయినా కార్డులను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పెండింగ్లో ఉన్నటువంటి క్లైమ్లను వెంటనే పరిష్కరించి కార్మిక లోకాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ పనులు చేసి యాభై సంవత్సరాలు దాటిన కార్మికునికి ఐదు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని సహజ మరణానికి రెండు నుండి ఐదు లక్షల రూపాయల పెంచాలని ఆయన కోరారు. మెటర్నటీ, మ్యారేజ్ గిఫ్టును లక్ష రూపాయలకు పెంచాలన్నారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ కూలి రేట్లు పెంచుతామని కొన్ని ప్రైవేట్ సంఘాలు వాటి నాయకులు వ్యక్తిగత లబ్ధి కోసం కార్మికులను తప్పుదోవ పట్టించేందుకు ఈనెల తొమ్మిదవ తేదీన కరీంనగర్ నగరం పనుల బందుకు పిలుపునిచ్చాయని ఆయొక్క బంద్ కు ఏఐటీయుసీకి ఎలాంటి సంబంధం లేదని, ఆయొక్క బంద్ లో ఏఐటియుసి కార్మికులు పాల్గొనడం లేదని ఆయన తెలిపారు. ఈనెల 12న జరిగే ఏఐటీయూసీ జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో భవన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిట్టల సమ్మయ్య కోరారు. ఈసమావేశంలో తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేగుల కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కన్నం సదానందం, నగర కార్యదర్శి కసిభోసుల సంతోష చారి, గోదారి లక్ష్మణ్, బోయిని రాజయ్య, సుదర్శన్, అందె జంపయ్య రాజయ్య, అశోక్, సంపత్, కొమురయ్య, నాగుల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపైవిమర్శలు చేయడం పద్ధతి కాదు.



**మొక్కజొన్న రైతులకు అన్యాయం జరగనివ్వం....జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ....**

**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాచిట్యాల మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణలి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పించి రైతులకు అండగా ఉన్నాం మొక్కజొన్న రైతులకు అన్యాయం జరుగుతే పూర్తి బాధ్యత నాదేనని ఎమ్మెల్యే భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చెప్పినప్పటికీ ఏమీ దోచని పరిస్థితిలో ప్రభుత్వాన్ని అబసుపాలు చేయడానికి నిన్న మూడు మండలాల నాయకులతో. దళారులతో మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి చేసిన ధర్నా సిగ్గుచేటని పది సంవత్సరాలు అధికారంలో ఉండి దొంగే దొంగ అన్నట్టు ఇసుక మాఫియా బొగ్గు మాఫియా పేదల భూములను ఆక్రమించి నువ్వు చేసినటువంటి దుర్మార్గమైనటువంటి పాలన ప్రజల గమనించారని అందుకే కర్రు కాల్చి వాత పెట్టారని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్తన్న మచ్చలేని మనిషి తెల్లటి కాగితం అని ఎమ్మెల్యే పై చిల్లర మాటలు మానుకొని ప్రభుత్వంపై విమర్శలు చేయడం పద్ధతి కాదని హెచ్చరిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి. నీటిని ఎర్రవెల్లికి మెదక్ సిద్దిపేటకు సిరిసిల్లకు తీసుకుపోయి గత పాలకుల ఫామ్ హౌస్లో పచ్చని పంట పొలాలు పండించుకున్నప్పటికీ ఏమీ మాట్లాడలేని నువ్వు భూపాలపల్లి నియోజకవర్గానికి చుక్క నీరైనా ఇచ్చారని వారు గుర్తు చేశారు మొక్కజొన్న కొనుగోలులో రైతులకు ఏలాంటి అన్యాయం జరిగిన పూర్తి బాధ్యత వహిస్తూ వారికి న్యాయం చేస్తామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, మాజీ ఎంపీటీసీ దబ్బెట అనిల్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గంగాధర్ రవీందర్ యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, గ్రామ సర్పంచులు మండల నాయకులు రాయకుమురు,లక్ష్మణ్, శ్రీనివాస్, మొగిలి



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.





"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....

మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

## కాన్పు సజావుగా జరగాలంటే..
# ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె
ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.



ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

## పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?




వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

## అధిక బరువుతో బాధపడుతున్నారా..
### అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.

ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%ౌ% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.




## కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా..
# ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి? జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.


జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని



జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

## మెరుగైన ఆరోగ్యం కోసం
# ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణలు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు. మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా




సమతులాహారం    మితాహారం    తగినంత నీరు తీసుకోవాలి    మొక్కల ఆధారిత ప్రొటీన్స్
తీపి పదార్థాలకు చెక్    ఆరోగ్యకర కొవ్వులు    మనసుపెట్టి తినడం    సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

## ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో
# మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు. ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లింగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి



గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.





# శివనగర్ ప్రాంతాన్ని కాపాడుతాం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు.








వరంగల్, నేటిధాత్రి:
శివనగర్ ప్రాంతాన్ని ముంపు సమస్య నుంచి శాశ్వతంగా రక్షించేందుకు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో అవసరమైన చర్యలు చేపడతామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు.
మంగళవారం ఆయన ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా 35వ డివిజన్‌లోని మైసయ్యనగర్, ఏసీ రెడ్డినగర్ ప్రాంతాల్లో స్లమ్ వాటర్ డ్రైనేజీ పనులను పరిశీలించి అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనుల కారణంగా దెబ్బతిన్న రోడ్లను త్వరలోనే పునర్నిర్మిస్తామని తెలిపారు. ఖిలా వరంగల్ అగర్తల చెరువు నుంచి వచ్చే వర్షపు నీరు, చింతల్ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీరు శివనగర్ స్మశానవాటిక సమీపంలోని జంక్షన్ వద్ద కలిసేలా స్లమ్ వాటర్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే శివనగర్ వాటర్ ట్యాంకు నుంచి అంబేద్కర్ భవన్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కొండ అభిమానులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌లో యువత భాగస్వాములు కావాలి

## నమోదు చేసుకుని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపు




జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

నేటిధాత్రి, హనుమకొండ:
దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, 'వికసిత్ భారత్' కార్యక్రమంలో యువత, యువజన సంఘాలు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ పిలుపునిచ్చారు.
మై భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యువత నమోదు కార్యక్రమం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలంటే యువత చైతన్యంతో ముందుకు రావాలని, సేవాభావంతో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.
యువత, యువజన సంఘాలు, విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకుని మై భారత్ చేపట్టే వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి భుక్య సంజీవ్, సూపరింటెండెంట్ బానోతు దేవీలాల్, మై భారత్ వాలంటీర్లు నవీన్ యాదవ్, వెల్దండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన



అమరావతి, నేటిధాత్రి:
ఏపీకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దక్షిణ కొరియాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. హ్యుందాయ్ మోబిస్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈవీ సెమీకండక్టర్స్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో హ్యుందాయ్ మోబిస్ ఆర్‌అండ్‌డీ/ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిరుపతి, అనంతపురం ప్రాంతాల్లో ఈవీ కాంపోనెంట్స్, బ్యాటరీ సిస్టమ్స్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. ఐఐటీ తిరుపతితో కలిసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
అటానమస్ డ్రైవింగ్, ఏడీఏఎస్ (రాడార్), స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశోధనలకు హ్యుందాయ్ మోబిస్‌తో భాగస్వామ్యం కోరారు. అనంతపురాన్ని ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని హ్యుందాయ్ మోబిస్‌ను కోరారు. టైర్-1 ఆటోమొబైల్ సరఫరాదారుల సమావేశాన్ని ఏపీలో నిర్వహించాలని ప్రతిపాదించారు.
హ్యుందాయ్ మోబిస్ విస్తరణకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. అనంతపురం యూనిట్‌లో హ్యుందాయ్, కియా కోసం కీలక మాడ్యూల్స్ తయారు చేయనున్నట్లు హ్యుందాయ్ మోబిస్ తెలిపింది. ఏపీ ప్రతిపాదనలపై ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.
అపాక్ట్ సీఈవో సియాంగ్ డాంగ్ లీతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఓఎస్ఏటీ (రాడార్) సెమీకండక్టర్ నైపుణ్యాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఏపీలో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని అపాక్ట్‌కు ప్రతిపాదించారు. ఇతర ఓఎస్ఏటీ కంపెనీలను ఏపీకి తీసుకురావాలని కోరారు. హనా మైక్రాన్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఆంధ్రప్రదేశ్‌లో అపాక్ట్ విస్తరణకు పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. విశాఖ ప్రాజెక్టు ఏపీకి ప్రతిష్ఠాత్మక విజయమని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని అపాక్ట్ సీఈవో వెల్లడించారు. విశాఖలో యూనిట్ నిర్మాణం త్వరలో ప్రారంభంకానుంది. రూ.468 కోట్ల పెట్టుబడితో విశాఖలో సెమీకండక్టర్ యూనిట్ రానుంది. ఏడాదికి 9.6 కోట్ల పరికరాల తయారీ లక్ష్యంతో ఈ యూనిట్ పనిచేయనుంది.



# వేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

విజయనగరం, నేటిధాత్రి:
భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను వేగంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం తుది మెరుగులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీఎంఆర్ సంస్థ కలిసి బ్రహ్మాండమైన ఎయిర్‌పోర్టును నిర్మించినట్లు తెలిపారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇక్కడికి వచ్చారని, అనుకున్న సమయానికంటే ముందుగానే నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారని చెప్పారు. ఆ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులోనే జీఎంఆర్ సంస్థ నిర్మాణాలను పూర్తి చేసిందని తెలిపారు. ఎయిరోడ్రోమ్ లైసెన్స్ కూడా వచ్చిందని వెల్లడించారు.
ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం జరుగుతుందని, ప్రారంభమైన వారం రోజుల తర్వాత విమాన కార్యకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. ప్రధాని షెడ్యూల్ ఖరారైన తర్వాత ప్రారంభ తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు. విశాఖ ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను భోగాపురానికి తరలిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో నాలుగు కోట్ల మంది ప్రయాణించే సామర్థ్యంతో టెర్మినల్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. 78 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో టెర్మినల్ భవనాన్ని నిర్మించామని వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు దేశంలోనే అత్యుత్తమ డిజైన్ కలిగిన విమానాశ్రయంగా ప్రశంసలు అందుకుంటోందని తెలిపారు. ఉత్తరాంధ్ర కళలు, సంస్కృతి ప్రతిబింబించేలా ఇంటీరియర్ డిజైన్ రూపొందించామని, దేశంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్‌గా భోగాపురం నిలుస్తుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.

# టీఆర్ఎస్ పేరు వివాదంలో కవితకు ఢిల్లీ హైకోర్టు ఊరట




నేటిధాత్రి, న్యూఢిల్లీ:
టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసులపై స్పందించేందుకు కవితకు వారం రోజుల గడువు ఇస్తూ హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల సంఘం ఈ ఏడాది మే 12, జూన్ 23 తేదీల్లో జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, కవిత తన అభిప్రాయాలను లిఖితపూర్వకంగా సమర్పించిన అనంతరం వ్యక్తిగతంగా ఆమె వాదనలు కూడా వినాలని, ఆ తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.
విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది, ఇప్పటికే టీఆర్ఎస్ పేరుతో పోలిక ఉన్న రెండు రాజకీయ పార్టీలు నమోదై ఉన్నందున అదే పేరును కేటాయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా టీఆర్ఎస్ పేరుపై వెయ్యికి పైగా అభ్యంతరాలు అందాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో వ్యక్తిగత వాదనలకు అవకాశం ఇవ్వలేదని వివరించారు.
మరోవైపు కవిత తరఫు న్యాయవాది, ఎన్నికల సంఘం ప్రతికూల నిర్ణయం తీసుకునే ముందు తమ వాదనలు వినాల్సిన అవసరం ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.
ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు, వారం రోజుల్లో కవిత వివరణ స్వీకరించి, వ్యక్తిగత వాదనలు విన్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సూచిస్తూ విచారణను ముగించింది.

# గ్రేటర్ వరంగల్ పారిశుద్ధ్య నిర్వహణకు అంతర్జాతీయ ప్రశంసలు

- నగర మలశుద్ధీకరణ విధానాలను పరిశీలించిన ఏడీబీ జపాన్ కన్సల్టెంట్ డా. కజుషి హషిమోటో
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్నతో సమావేశం





నేటిధాత్రి, హనుమకొండ:
గ్రేటర్ వరంగల్ నగరంలో అమలు చేస్తున్న ఆధునిక మలశుద్ధీకరణ, మలవిసర్జన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ విధానాలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయి. ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) జపాన్ కన్సల్టెంట్ డా. కజుషి హషిమోటో మంగళవారం నగరంలోని మలశుద్ధీకరణ కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును అభినందించారు.
ముందుగా అమ్మవారిపేటలో ఏర్పాటు చేసిన రోజుకు 15 కిలోలీటర్లు మరియు 150 కిలోలీటర్ల సామర్థ్యం గల మలశుద్ధీకరణ కేంద్రాలను పరిశీలించిన ఆయన, అక్కడ అమలవుతున్న శుద్ధీకరణ ప్రక్రియలు, నిర్వహణ విధానాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.
అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్, బల్దియా కమిషనర్ టి. వెంకన్నతో కలిసి నగర పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, నగరంలో మలవిసర్జన వ్యర్థాల నిర్వహణను అత్యాధునిక సాంకేతికతతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సుస్థిర పారిశుద్ధ్య లక్ష్యాలతో జీడబ్ల్యూఎంసీ, ఆస్కీ సంస్థల భాగస్వామ్యంతో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.
దేశంలోనే తొలిసారిగా అమ్మవారిపేటలో రోజుకు 15 కిలోలీటర్ల సామర్థ్యం గల మలశుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు చేసి, పైరోలసిస్ సాంకేతికత ద్వారా మలాన్ని సేంద్రీయ ఎరువుగా మార్చి వ్యవసాయానికి వినియోగిస్తున్నామని వెల్లడించారు. అలాగే శుద్ధి చేసిన నీటిని రహదారుల మధ్య విభజన ప్రాంతాల్లోని మొక్కలకు వినియోగిస్తున్నామని తెలిపారు. నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాజాగా 150 కిలోలీటర్ల సామర్థ్యం గల ఆధునిక మలశుద్ధీకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.
గ్రేటర్ వరంగల్‌లో అమలవుతున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాలు, మలశుద్ధీకరణ సాంకేతికత, వనరుల పునర్వినియోగ వ్యవస్థ ఆదర్శప్రాయంగా ఉన్నాయని డా. కజుషి హషిమోటో ప్రశంసించారు. ఈ నమూనా ఇతర పట్టణాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.
ఈ సమావేశంలో సీఎం హెచ్ఓ డా. రాజారెడ్డి, ఈఈలు మహేందర్, స్పందన, ఆస్కీ ప్రతినిధులు డా. స్నేహలత, రాజ్‌మోహన్ రెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ హక్కుల రక్షణకు రక్షణ సేన

## గ్రేటర్ వరంగల్ కన్వీనర్‌గా జన్ను నరేందర్ నియామకం



హనుమకొండ జిల్లా , నేటిధాత్రి:
మాదిగ హక్కుల దండోరా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ రక్షణ సేన కన్వీనర్‌గా జన్ను నరేందర్‌ను రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మాదిగ ఆదేశాల మేరకు నియమించారు.
ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, మాదిగలపై ఎక్కడ అన్యాయం జరిగినా, ఎక్కడ దౌర్జన్యం జరిగినా, ఎక్కడ హక్కులు కాలరాయబడినా మాదిగ హక్కుల దండోరా మౌనంగా ఉండదన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లలో మాదిగలకు ఏ కష్టం వచ్చినా రక్షణ సేన అండగా నిలిచి, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. జన్ను నరేందర్ మాట్లాడుతూ, మాదిగ సమాజంపై దాడులు, అవమానాలు, వివక్ష, హక్కుల ఉల్లంఘన ఎక్కడ జరిగినా వెంటనే స్పందించి, బాధితులకు అండగా నిలబడటమే రక్షణ సేన లక్ష్యమన్నారు. సమాజ గౌరవం, హక్కుల రక్షణ కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# మాదిగ హక్కుల పోరాటం మరింత బలోపేతం

## -జీడబ్ల్యూఎంసీ మెడికల్ విభాగం కన్వీనర్‌గా బొల్లే సారంగపాణి నియామకం




నేటిధాత్రి, హనుమకొండ:
మాదిగ హక్కుల సాధన కోసం వైద్య రంగంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు. సంస్థ పునర్నిర్మాణంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మెడికల్ విభాగం కన్వీనర్‌గా బొల్లే సారంగపాణిని నియమించారు.
ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, పేదలు, అణగారిన వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు. నూతన కన్వీనర్ సారంగపాణి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సమాజ హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# హస్తకళల వారసత్వానికి ఏపీ పుట్టినిల్లు

## కళాకారులే జాతి గొప్పతనానికి ప్రతీక: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



విజయవాడ, నేటిధాత్రి
సంప్రదాయ హస్తకళల వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఒక జాతి గొప్పతనం నిర్మించిన భవనాల్లో కాదని, ఆ జాతి కళాకారుల సృజనాత్మకతలో కనిపిస్తుందని అన్నారు. మంగళవారం విజయవాడలోని అంబేడ్కర్ కళావేదికలో నిర్వహించిన ఏపీ హస్తకళా మహోత్సవంలో పాల్గొన్న పవన్ కల్యాణ్, హస్తకళాకారుల ప్రతిభకు అభినందనలు తెలిపారు. కళాకారుల అద్భుత నైపుణ్యాన్ని, వారి కష్టాన్ని గుర్తించి ప్రోత్సహించడానికే ఈ కార్యక్రమానికి హాజరైనట్లు చెప్పారు. హస్తకళాకారులు కేవలం వస్తువులను తయారు చేయడం మాత్రమే కాకుండా, తరతరాలుగా వస్తున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళా వారసత్వాన్ని సజీవంగా నిలబెడుతున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హస్తకళల అభివృద్ధికి, కళాకారుల సంక్షేమానికి అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999